

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 113 | ఎడిటర్ : బరిగెల శివ | మంగళవారం 24, మార్చి 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




నిజమైన కాంగ్రెస్ నాయకులు మదన పడుతున్నారు

తెలంగాణ కాంగ్రెస్ పార్టీపై హైకమండ్ ప్రత్యేక దృష్టి

ప్రజల్లో పార్టీ ఉనికి కోల్పోతున్నామని మదనపడున్నారు

కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ రంగంలోనికి దిగితే తప్ప సరిపడదు

నాయకుల కుమ్ములాటలు పార్టీ పరువు నష్టానికి దారితీస్తున్నాయి

కులగజ్జి రాజకీయాలకు తెరదింపకపోతే పార్టీకి నష్టం

ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తుందని పెద్ద ఎత్తున విమర్శలు

రాజకీయ ఎదుగుదల కోసం సర్వస్వాన్ని పక్కనేసుకుంటున్నారు

రాజకీయ స్వలాభం రాజకీయ స్వార్ధాన్ని పెంచి పోషిస్తుంది

తెలంగాణ కాంగ్రెస్ పార్టీని ప్రక్షాళన చేయకపోతే తీవ్ర ప్రమాదమే

డాక్టర్ బరిగెల శివ

# కాంగ్రెస్ నేతలపై.. నజర్ !



హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఉనికిని కాపాడడానికి కాంగ్రెస్ హై కమాండ్ ప్రత్యేక చర్యలు చేపట్టబోతుందంటూ డాక్టర్ బరిగెల శివ అభిప్రాయం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న రాజకీయ ఆధిపత్యపుపోరు వల్ల ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత ఏర్పడుతుందని కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ కు ఆధారాలతో కూడిన సమాచారం అందడంతో ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఉనికి దెబ్బతింటుందని భావించడంతోపాటు తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో పెరిగిపోతున్న గ్రూపు రాజకీయాలను ఆధిపత్య రాజకీయాలను ప్రజా వ్యతిరేక విధానాలను రాజ్యాంగ విరుద్ధమైన పరిపాలనను ఎలాగైనా సరిదిద్దాలని లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ పై ప్రజల వ్యతిరేకత తీవ్రంగా పెరిగిపోయే ఆస్కారం ఉందని భావిస్తున్నట్లుగా విశ్వాసనీయ సమాచారం అన్నారు.ప్రభుత్వంలోని ముఖ్య నేతలు మంత్రులు శాసనసభ్యులు రాజకీయ నాయకులంతా కాంగ్రెస్ పార్టీపై దినదినం పెరుగుతున్న వ్యతిరేకతను వాళ్లకు అనుకూలంగా మలుచుకుంటూ నిజమైన సమాచారాన్ని బయటకు పొక్కకుండా జాగ్రత్త పడుతున్నారని ఇదంతా గమనిస్తున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ తెలంగాణలో నిజమైన కాంగ్రెస్ నాయకులు పడుతున్న ఇబ్బందులను చూసి కాంగ్రెస్ హైకమాండ్ నిజాదారణతో కూడిన సమాచారాన్ని చేరవేయడంతో కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ తగు జాగ్రత్తలు తీసుకోబోతుందంటూ గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీని కాంగ్రెస్ పార్టీ నాయకులను మూడు భాగాలుగా చేస్తూ బలవపేతం చేయడానికి తీవ్ర ప్రయత్నం చేస్తుందని అందులో మొట్టమొదటి భాగంలో కాంగ్రెస్ పార్టీ ఆదిలో నుండి పార్టీ జెండా మోస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి

- మిగతా 2లో..



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

## "ఇ"..ఇంకెవ"రి"..ప్రాణాలు తీసుకుంటారు

ర్యాగింగ్ భూతానికి బలైన శ్రీవిద్య

పకడ్బందీ నివేదికను సిద్ధపరచిన కమిటీ

జ్యూడిషరి విచారణకు ఆదేశించినట్లు సమాచారం

శ్రీవిద్య మరణం వెనకాల ఎంతటి అధికా"రి" శక్తులున్న వదిలేది లేదు

శ్రీవిద్య మరణంపై ఆంటీ ర్యాగింగ్ కమిటీ మౌనమేంది


అందరూ స్పందిస్తున్న ర్యాగింగ్ కమిటీ స్పందించకపోవడం విచారకరం

శ్రీవిద్య దాడి వెనకాల దాగి ఉన్న అదృశ్య శక్తులు " ఇ"వరు

దాడి వెనకాల పలువురు అధికారులు హస్తం కలదని తెలుస్తుంది

దాడికి పాల్పడిన సీనియర్లపై చర్యలు ఎక్కడ

కేయూలో పెరిగిపోతున్న అసాంఘిక శక్తి ఆగడాలు



OFFICE OF THE REGISTRAR
KAKATIYA UNIVERSITY
Vidyaranyapuri, WARANGAL – 506 009
Telangana, INDIA

No. 999/A2/KU/2025/COMT-216 Date: 01/12/2025

ORDERS

Sub:- COMMITTEES – Constitution of Anti-Ragging & Anti-Drugs Monitoring Committee, Kakatiya University, Warangal for the academic year 2025-2026 – Orders – Issued.

Ref:- 1) KU orders No.542/A2/KU/2022/COMT-216, dated 29/09/2023.
2) Govt. Memo No. 1252/MC/2023, dated 19/08/2023.
3) KU orders No.676/A2/KU/2024/COMT-216, dated 07/11/2024.
4) KU orders No.740/A2/KU/2024/COMT-216, dated 04/12/2024.

****

The Vice-Chancellor has accorded approval for Re-constitution of the Anti-Ra[illegible] & Anti-Drugs Monitoring Committee, Kakatiya University, Warangal as hereunder [illegible] Academic year 2025-2026:

| | | |
|---|---|---|
| 1) | The Registrar, KU. | Chairperson |
| 2) | Smt. Anitha Reddy, Member Executive Council, KU. | Member |
| 3) | The Dean, Academic Audit, KU | Member |
| 4) | The Dean, Students' Affairs, KU | Member |
| 5) | The Director, University Hostels, KU | Member |
| 6) | All the Principals of University and Const. Colleges, KU | Member |
| 7) | The Member-Incharge, University Health Centre, KU. | Member |
| 8) | The Station House Officer, KU Police Station | Member |
| 9) | The Director, Vedana Cell (Anti-Sexual Harassment), KU | Member |
| 10) | The Chief Security Officer, KU | Member |
| 11) | The Programme Coordinator, NSS Unit, KU | Member-C[illegible] |

The Committee should conduct events like Anti-Drugs work shop seminars, orientation programs, counselling awareness programs educating ill effects of drugs sessions, encouraging peer policing among students against drugs and reporting of any noticed use of drugs by students to authorities. Further, the Committee shall intimate the local Police, if anyone is round or reasonable believed to be indulging in consumption or possession or sale of purchase of Narcotic and psychotropic drugs.

The Committee is requested to review the situation day-to-day on all the Campuses and also affiliated Colleges of Kakatiya University by coordinating with the Anti-Ragging and Anti-Drugs monitoring Committees of individual Offices/ Departments / Constituent and Affiliated Colleges of the University and submit its periodical quarterly review reports to the undersigned for taking further action in the matter during the academic year 2025-2026.

REGISTRAR

To
The Persons concerned.

Copy to:-
1) All the Principals of the University Colleges, KU.
2) All the Heads of Departments, KU.
3) The Finance Officer, KU.
4) The Secretary to the Vice-Chancellor, KU.
5) The Personal files concerned, KU.
6) The Stack File.

3

## వరంగల్‌కు కొత్త ఐటీఐలు ఎక్కడ?

ఆధునీకరణలో ఆలస్యం ఎందుకు? అంటూ లోక్ సభలో ప్రశ్నించిన ఎంపీ కడియం కావ్య



6

## దళిత భూమిపై ఇటుక మాఫియా రాజ్యం

2

## హైదరాబాద్‌ను మూడు ప్రత్యేక జోన్లుగా విభజిస్తున్నాం: రేవంత్ రెడ్డి



7

## అభాగ్యులెందరో..

అడుగడుగున వేధింపులే.. ఆఫీసుల్లో వేధింపులే..
ఇంట్లో వేధింపులే.. ఇంటి బయట వేధింపులే..

గుడిలోనూ వేధింపులే...

వరకట్నం పేరుతో కట్టుకున్నోడే కాలయముడిగా,

తోబుట్టువులే రాక్షసులుగా మారుతున్నారు.


నోరు లేని మూగ జీవాలను చేసి అగయిత్యాలు చేస్తున్నారు.

నోట్లో గుడ్డ కుక్కి, మత్తు మందులు ఇచ్చి దాడులు చేస్తున్నారు..

న్యాయం కోసం వెళ్తే నోర్లు మూసేస్తున్నారు.

తప్పు చేశావు అని నిలదీసి అవమానిస్తున్నారు.

అడుగడుగున ఆమెను అబలగా మారుస్తున్నారు.



3

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

## డైరెక్టర్, ప్రొడ్యూసర్ గా ఎదిగిన వేణు ఊడుగుల ను సన్మానించిన ఉప్పరపల్లి గ్రామస్తులు

**సినిమా రంగంలో ఇష్టం ఉన్న వారికి నా సహకారం ఎప్పుడూ ఉంటుంది వేణు ఊడుగుల**

**లంబాడీ పల్లెలాగా ఉప్పరపల్లిని చేస్తా**



**(హైదరాబాద్ జై భీమ్ న్యూస్)**

ఇటీవల కాలంలో రాజు వెడ్స్ రాంబాయి మూవీ ని నిర్మించి విజయం సాధించి,తెలంగాణ ఉత్తమ సినిమా గద్దర్ అవార్డ్ సాధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా అవార్డ్ అందుకున్న సందర్భంగా ఉప్పరపల్లి ప్రజలు,పెద్దలు యువకులు పులి దేవేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో.. ప్రస్తుత సర్పంచ్ చిలపాక మొగిలి,మాజీ సర్పంచ్ పెరుమాండ్ల శ్రీధర్, ఊడుగుల శ్రీనివాస్ లతో పాటు గ్రామ ప్రజలు బంధువులు పాల్గొని వేణు ఊడుగుల ను హైదరాబాద్ జూబ్లీ హిల్స్ లో వారి కార్యాలయం లో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సమన్వయకర్త పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ... గ్రామస్తాయి నుండి కష్టపడి ఈ స్థాయికి ఎదిగిన వేణు ఊడుగుల పలువురికి ఆదర్శం అని,ముఖ్యంగా గ్రామ యువకులను సినీ రంగములో ప్రోత్సహించడం అభినందనీయం అని అన్నారు.ప్రస్తుత సర్పంచ్ చిలపాక మొగిలి మాట్లాడుతూ.. గ్రామానికి సేవ చేయాలనే ఆలోచన వేణు గారికి రావడం సంతోషం అని, వారి తండ్రి కొమ్మాలు మార్గములో వేణు నడవాలని కోరారు.మాజీ సర్పంచ్ పెరుమాండ్ల శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ...ఏప్రిల్ 1 నాడు గ్రామంలో జరిగే రాములవారి కల్యాణానికి వేణు ఊడుగుల రావాలని ఆహ్వానించగా వారు సమ్మతించారు.చివరగా ముఖ్య అతిథి,సన్మాన గ్రహీత డైరెక్టర్ ప్రొడ్యూసర్ వేణు ఊడుగుల మాట్లాడుతూ... గ్రామానికి నా సహకారం ఎల్లవేళల ఉంటుందని, సినీ రంగంలోకి రావాలనుకునే వారికి నా ప్రోత్సాహం ఎప్పటికీ ఉంటుందని,గ్రామ ప్రజలతో త్వరలోనే సినిమా తీస్తానని, లంబాడిపల్లె గ్రామమే తనకు ఆదర్శం అని ఆ తరహాలోనే ఉప్పరపల్లి కి పేరు తీసుకువస్తానని, టాలెంట్ ఉంటే ఇండస్ట్రీ పెద్దలను గ్రామానికి తీసుకురావచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిలపాక మొగిలి,మాజీ సర్పంచ్ పెరుమాండ్ల శ్రీధర్ రెడ్డి, ప్రభుత్వ టీచర్ పులి దేవేందర్, ఊడుగుల శ్రీనివాస్,చింతల శ్యామ్ సుందర్ రెడ్డి,ఎండీ . భాషమియా,కుక్కల కుమార్,చించెట్టి క్రాంతి, అందే శంకర్,మేరుగు కుమారస్వామి,ఊడుగుల రిషిత్,అనుమాండ్ల మధు, బొబ్బల సృజన్,ఎండీ . హైమద్,గుల్లపెల్లి శ్రీనివాస్,పల్లకొండ రవి, పల్లకొండ ఎల్లస్వామి, శ్రీనివాస్,దామరకొండ రాజు,మధు,ఆరేల్లి తెలిసిందే లక్ష్మణ్,కొన్ రెడ్డి వర్షిత్,రాజ్ కుమార్, పులి రంజిత్, రాజు, ఉడుతల రాజు,మండ సందీప్ లతో పాటు గ్రామ ప్రజలు బంధువులు పాల్గొన్నారు.

## ఘనంగా నగరగారి ప్రీతమ్ జన్మదిన వేడుకలు

**శాలువాతో సన్మానం చేసి కలం బహుకరించిన ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య**



**మార్చి 23 జైభీమ్ ప్రతినిధి: (వరంగల్ /వర్ధన్నపేట)**

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగారగారి ప్రీతమ్ జన్మదిన వేడుకలు హైదరాబాద్‌లోని చెంగిచర్లలో ఉన్న ఆయన స్వగృహంలో సోమవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలకు వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ నరుకుడు వెంకటయ్య హాజరై, నగారగారి ప్రీతమ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నరుకుడు వెంకటయ్య, నగారగారి ప్రీతమ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, స్మారకంగా కలం బహుకరించారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా కూడా బాధ్యతలు నిర్వర్తిస్తున్న నగారగారి ప్రీతమ్‌కు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో కొనసాగగా, పలువురు నాయకులు, అనుచరులు పాల్గొని ప్రీతమ్‌కు అభినందనలు తెలిపారు.

## మధిర కోల్డ్ స్టోరేజ్ ప్రమాదం

**రెండో ఛాంబర్‌లోకి వ్యాపించిన మంటలు**

**ఖమ్మం, జై భీమ్ న్యూస్**

ఖమ్మం జిల్లాలోని మధిర మండల పరిధిలోని ఆత్కూర్ సమీపంలో సాయిబాలాజీ కోల్డ్ స్టోరేజ్‌లో శనివారం అగ్నిప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. ఈ కోల్డ్ స్టోరేజ్‌లో మంటలు అదుపులోకి రావడం లేదు. తాజాగా మంటలు రెండో ఛాంబర్‌లోకి వ్యాపించాయి. అదుపు చేసేందుకు అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా కృషి చేస్తున్నారు. సాయిబాలాజీ కోల్డ్ స్టోరేజ్‌లో రెండు ఛాంబర్స్ ఉన్నాయి. మొదట ఒక్క ఛాంబరులోనే మంటలు చెలరేగాయి. తాజాగా రెండో ఛాంబరుకు కూడా మంటలు వ్యాపించడంతో మిర్చి కాలిపోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. రెండు రోజులుగా మంటలు అదుపులోకి రావడం లేదు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క సంబంధిత ఉన్నతాధికారులతో మాట్లాడి స్కై ఫైరింజన్లను పంపించారు. మంటలను అదుపులోకి తెచ్చేందుకు అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా శ్రమిస్తున్నారు.

# కాంగ్రెస్ నేతలపై నజర్

మొదటి పేజీ తరువాయి

కృషి చేసిన సామాన్య కార్యకర్తలను మొదలుకొని నాయకులు శాసనసభ్యులు మంత్రులు ప్రజాప్రతినిధులను అందరినీ మొదటి జాబితాలో చేరుస్తూ రెండవదిగా ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీకి వచ్చి కాంగ్రెస్ పార్టీ శక్తి సామర్థ్యాన్ని వాళ్లకు అనుగుణంగా మలుచుకొని ఎదిగిన నేతలలో ఇతర పార్టీల నుండి వచ్చిన కార్యకర్తలు నాయకులు ముఖ్య నేతలను అందరిని రెండవ జాబితాలో చేరుస్తున్నట్లుగా తెలియజేశారు. మూడవదిగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వచ్చాక ఇతర పార్టీలో నుండి కాంగ్రెస్ పార్టీలోనికి మారిపోయి రాజకీయ అధికారాన్ని అడ్డం పెట్టుకొని వ్యాపారం చేసే నాయకులను భూకబ్జాదారులను వ్యాపారస్తులను పారిశ్రామికవేత్తలను ప్రజాప్రతినిధులను ఇలా మొదలుకుంటే అన్ని రకాల వ్యక్తులను మూడో జాబితాలో చేరుస్తూ కాంగ్రెస్ పార్టీ ఉనికిని కాపాడడానికి తీవ్రంగా ప్రయత్నం చేయబోతున్నారని విశ్వాసనీయ సమాచారం అన్నారు.మొత్తంగా అధికార పదవుల్లో గాని రాజకీయ పదవుల్లో గాని మంత్రి పదవులలో గాని నామినేటెడ్ పదవులలో గాని ఏ ఇతర పదవుల్లోనైనా నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలకు, నాయకులకు చాలా తక్కువ శాతం లబ్ధి చేకూర్చబడుతుందని ఇతర పార్టీలో నుండి కాంగ్రెస్ పార్టీలోనికి చేరిన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ సొంత పార్టీ లాగా అన్ని పదవులు అన్ని లాభాలు అనుభవించే హక్కులు కల్పించబడుతున్నాయనే నేపథ్యంలో ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై తీవ్రమైన వ్యతిరేకత పెరిగిపోతుందని హైకమండ్ భావిస్తుందన్నారు.నిజాయితీగా ప్రస్తావించాల్సి వస్తే ప్రజల మనోభావాలు ఎక్కువగా దెబ్బ తినడానికి గల కారణం కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వచ్చే ముందు ఇతర పార్టీలలో ,భూకబ్జాదారులు వ్యాపారస్తులు టికెట్లు ఆశించి బంగబడ్డ నేతలు అంతా కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపారని పార్టీ గెలవగానే నామినేటెడ్ పదవుల్లో గాని అధికార పదవుల్లో గాని గ్రామపంచాయతీ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఎక్కువ శాతం వాళ్లే సీట్లు పొందుకున్నారని దానివల్ల ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన నిజమైన నాయకులకు తీవ్రమైన అన్యాయం జరిగిందని హై కమాండ్ దృష్టికి పలు అంశాలతో కూడిన నివేదికలు చేరినట్లుగా తెలంగాణ ప్రజలు భావిస్తున్నారని అన్నారు.నాయకులకు మేలు జరగకపోయినా కనీసం ప్రజలకైన కాంగ్రెస్ పార్టీ నిజాయితీతో కూడిన సేవలు అందిస్తారేమోనని రెండున్నర సంవత్సరాలుగా ఎదురు చూస్తూనే ఉన్నారని ఎక్కడ చూసినా పార్టీలు మారిన రాజకీయ నాయకులకే కాంగ్రెస్ పార్టీలో పెద్దపీట వేస్తున్నారని దానివల్ల నిజమైన కాంగ్రెస్ నేతలు మనోవేదన చెందుతూ మనస్థాపన చెందుతూ వాళ్ళ బాధలు వాళ్ళ వేదనలు వాళ్ళ ఆర్థిక స్థితిగతులు ఎవరికి చెప్పుకోవాలో తెలియక ఎంతో ఘోరంగా ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు. ప్రస్తుతం జరగబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో ఇప్పటికే పార్టీలు మారిన ల్యాండ్ బ్రోకర్లంతా సంచుల ముఠాలను దగ్గర పెట్టుకొని టిక్కెట్ల కోసం రాజకీయ నాయకుల ప్రదక్షిణలు చేస్తున్నారని వాళ్లను ఆపే శక్తి ఏ నాయకునికి గాని ఏ నిజమైన కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలకు గానీ లేకుండా పోతుందని ఏ ప్రజాప్రతినిధి దగ్గర చూసిన ఏ రాజకీయ నాయకుని దగ్గర చూసిన ఏ శాసనసభ్యులు దగ్గర చూసిన ఏ మంత్రి దగ్గర చూసిన పార్టీలు మారిన బ్రోకర్ గాళ్ళదే పెత్తనం నడుస్తుందని దానివల్ల కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో తీవ్రంగా దెబ్బతింటుందని బహిరంగంగా వెల్లడించారు. ఇదంతా జరుగుతున్నప్పటికీ కాంగ్రెస్ పార్టీలో ఉన్న ప్రధాన నేతలు అంతా మూడేసి పదవులు రెండేసి పదవులు నాలుగేసి పదవులు అనుభవిస్తూ పార్టీ ప్రతిష్టతో పాటు పార్టీ ఉనికిని తీవ్రంగా దెబ్బతీస్తున్నారని ప్రజల్లో ఏర్పడుతున్న వ్యతిరేకత చాలా స్పష్టంగా వెల్లడిస్తుందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పరిస్థితి ఇలా మారడానికి ప్రధాన కారణం పార్టీకి చెందిన ముఖ్య నేతల్లో సమన్వయ లోపంతో పాటు సఖ్యత కొరబడిందని 40 సంవత్సరాల కాలం పాటుగా కాంగ్రెస్ పార్టీ జెండాలు మోసిన నాయకులు కన్నీరు పెడుతున్నారని తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ప్రతి పంచాయతీ హైకమాండ్ దృష్టికి చేరినప్పుడల్లా దేశంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పోరాటం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పాలిస్తున్న విధానాల పట్ల ఎంతో వ్యత్యాసం జరుగుతుందని హైకమాండ్ సైతం ఎంతో ఆశ్చర్యాన్ని వ్యక్తపరుస్తున్నట్లుగా తెలియజేశారు.కొన్ని బహిరంగ సభలలో స్వయంగా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ కొన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్య నేతలు బిజెపి కోవర్టుగా బిజెపికి అనుబంధ నాయకులు పనిచేస్తున్నట్లుగా తీవ్రంగా విమర్శలు గుప్పించారని అదంతా కేవలం తెలంగాణ రాష్ట్రానికి చెందిన ప్రజాప్రతినిధులను దృష్టిలో పెట్టుకొని మాత్రమే మాట్లాడినట్లుగా దేశంలో ప్రధాన చర్చలోకి వచ్చిందన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని బలపరుస్తూ పార్టీని అభివృద్ధి చేసుకోకుంటే ఎలాంటి అభ్యంతరం లేకుండా రాష్ట్రవ్యాప్తంగా నలుమూలల ఎక్కడ చూసినా కాంగ్రెస్ పార్టీపై తీవ్రమైన వ్యతిరేకత పెరిగిపోతుందని అదంతా దగ్గరుండి చూస్తున్న కాంగ్రెస్ నేతలందరూ వాళ్లకు వాళ్లు గొప్పలు చెప్పుకుంటూ కాలాన్ని దాటవేస్తున్నారని ప్రజాసేవలో జరుగుతున్న తీవ్రమైన లోపాలను ప్రతిపక్షాలు బయటపెడుతున్న సందర్భాలలో కూడా పార్టీ తీరును మార్చుకోకపోవడం సంక్షేమాలను అమలు పరచకపోవడం కాంగ్రెస్ పార్టీపై తీవ్రమైన వ్యతిరేకత పెరగడానికి కారణమని వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని హైకమాండ్ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన బాధ్యతగా ప్రజల పక్షాన నిలబడడం కోసం తెలంగాణ రాష్ట్రంలో అసలు నాయకులెవరు నకిలీ నాయకులు ఎవరు స్వార్థపు నాయకులు ఎవరు అధికార పార్టీని అడ్డం పెట్టుకొని వ్యాపారాలు చేస్తూ ఆస్తులు సంపాదించుకుంటున్న వాళ్ళు ఎవరు పేద ప్రజలకు సరైన సమయంలో సేవలందించకుండా ప్రజా పాలన పేరు మీద ప్రజాస్వామ్యాన్ని అణిచివేస్తుందెవరు? వీటన్నిటి దృష్ట్యా పార్టీలోని నాయకత్వాన్ని మూడు భాగాలుగా చేసుకొని ఆయా లిస్టులో ఆధారంగా నిజమైన కాంగ్రెస్ నాయకులచే తెలంగాణ రాష్ట్రానికి సేవలందించాలని భావిస్తున్నట్లుగా ఉందన్నారు మంత్రుల్లో మార్పు రానంత కాలం నాయకత్వంలో ప్రజలపై ప్రజాసేవ విశ్వాసం పెరగనంత కాలం కాంగ్రెస్ పార్టీపై ప్రజా వ్యతిరేకత పెరుగుతూనే ఉంటుందని మరొక్కసారి గుర్తు చేశారు దీన్నింతటిని గమనిస్తున్న ఢిల్లీ పెద్దలు తెలంగాణలోని కాంగ్రెస్ నాయకులపై ప్రత్యేక నజరు వేస్తున్నట్లుగా అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్రం నుండి ప్రత్యక్షంగానో పరోక్షంగానో ప్రత్యేకమైన నివేదికలు తెప్పించుకుంటున్నారని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రక్షాళన జరగకపోతే పార్టీ దెబ్బతినడం ఖాయమని భావించడం వల్ల నాయకులను మార్చడమో, నాయకులతో ప్రజలకు సేవ చేయించడమో చేయడం ప్రధానమని భావిస్తూ అంతకుమించి చేసేదేమీ లేక కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన నిజమైన నాయకులకు న్యాయం చేయడము జరుగుతే తప్ప ప్రజా వ్యతిరేకతను నియంత్రించలేమన్నది సత్యంగా భావించాల్సి ఉంటుందన్నారు. హైకమాండ్ చివట్లతోనైనా తెలంగాణ నాయకుల్లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో సమూలమైన మార్పులు వస్తాయని ఆశించాలన్నారు.

# దళిత భూమిపై ఇటుక మాఫియా రాజ్యం

**అధికారుల మౌనం ఎందుకు?**

**మైనర్లతో కూలీ పనులు పట్టించుకొని బాల సదన్ అధికారులు**

**అక్రమ ట్రాన్స్ఫార్మర్ వినియోగం. -బెదిరింపులతో భయాందోళనలో ప్రజలు**




**మార్చి 24 జైభీమ్ ప్రతినిధి: (వరంగల్ /వర్ధన్నపేట)**

వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ శివారులో దళితుల భూమిపై కొనసాగుతున్న ఇటుక బట్టీ దందా స్థానికంగా ఆందోళనకు గురి చేస్తోంది. ఆంధ్ర ప్రాంతానికి చెందిన వలస వ్యాపారవేత్త వెంకటేశ్వరుడు ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ ఇటుక మాఫియా కార్యకలాపాలు రోజురోజుకు విస్తరిస్తుండగా, సంబంధిత శాఖల అధికారులు మాత్రం మౌనం వహించడం అనుమానాలకు తావిస్తోంది.ఇప్పటికే పలుమార్లు పత్రికల్లో కథనాలు వెలువడినా, అధికారుల నుంచి చర్యలు లేకపోవడం ప్రజల్లో అసంతృప్తిని పెంచుతోంది. “దళితుల భూమిని కౌలు పేరుతో తీసుకుని, క్రమంగా స్వాధీనం చేసుకుంటున్నాడు” అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. భూమి యజమానులు న్యాయం కోసం ఎదురు చూస్తుండగా, అధికారుల నిర్లక్ష్యం వారికి మరింత ఆవేదన కలిగిస్తోంది.

**మైనర్లతో కూలీ పనులు... చట్టాల ఉల్లంఘన?**

ఇటుక బట్టీల వద్ద మైనర్ పిల్లలతో పనులు చేయిస్తున్న దృశ్యాలు వెలుగుచూసినా, చైల్డ్ కేర్ శాఖ స్పందించకపోవడం ప్రశ్నార్థకంగా మారింది. బాల కార్మిక వ్యవస్థను నిరోధించాల్సిన అధికారులు ఎక్కడున్నారు? అనే ప్రశ్నలు స్థానికంగా వినిపిస్తున్నాయి.

**అక్రమ కరెంటు వినియోగం పై అనుమానాలు**

ఇటుక బట్టీ ప్రాంతంలో నిర్మించిన గృహాలు, బోరువెల్లులకు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసి విద్యుత్ వినియోగం జరుగుతోంది. అయితే ట్రాన్స్ఫార్మర్ కోసం డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి ) చెల్లించింది ఎవరు?ఉపయోగం పొందుతున్నది ఎవరు? అనే అంశాలు గందరగోళంగా మారాయి. విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు దీనిపై విచారణ జరిపి స్పష్టత ఇవ్వాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**బెదిరింపులతో భూమి యజమానుల భయభ్రాంతి**

వెంకటేశ్వరుడిని ప్రశ్నించిన వారికి బెదిరింపులు ఎదురవుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. దీంతో బాధితులు న్యాయం కోసం ముందుకు రావడానికే భయపడుతున్నారు.

**అధికారుల నిర్లక్ష్యం పై ప్రజల ఆగ్రహం**

రెవెన్యూ, మైనింగ్, చైల్డ్ కేర్, విద్యుత్ శాఖల మధ్య సమన్వయం లేకపోవడం వల్లే ఈ అక్రమాలు కొనసాగుతున్నాయని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. “చోద్యం చూస్తున్న అధికారులే ఈ దందాకు బలమవుతున్నారు” అని ప్రజలు మండిపడుతున్నారు.

**తక్షణ చర్యలకై డిమాండ్**

దళితుల భూమిని రక్షించి, అక్రమ ఇటుక బట్టీలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే బాల కార్మిక వ్యవస్థపై కేసులు నమోదు చేయాలి. అక్రమ విద్యుత్ వినియోగాన్ని నిలిపివేయాలిబాధిత దళితులకు న్యాయం చేయాలిఅని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# అభాగ్యులెందరో...

**అడుగడుగున వేధింపులే..**
**ఆఫీసుల్లో వేధింపులే..**
**ఇంట్లో వేధింపులే..**
**ఇంటి బయట వేధింపులే..**
**గుడిలోనూ వేధింపులే...**
**వరకట్నం పేరుతో కట్టుకున్నోడే కాలయముడిగా, తోబుట్టువులే రాక్షసులుగా మారుతున్నారు.**
**నోరు లేని మూగ జీవాలను చేసి అగయిత్యాలు చేస్తున్నారు.**
**నోట్లో గుడ్డ కుక్కి, మత్తు మందులు ఇచ్చి దాడులు చేస్తున్నారు..**
**న్యాయం కోసం వెళ్తే నోర్లు మూసేస్తున్నారు.**
**తప్పు చేశావు అని నిలదీసి అవమానిస్తున్నారు.**
**అడుగడుగున ఆమెను అబలగా మారుస్తున్నారు.**

**హైదరాబాద్, జై భీమ్ బ్యూరో :**

సమాజంలో మహిళా అడుగడుగున వేదింపులకు గురవుతోంది. చేయని నేరానికి శిక్షను అనుభవిస్తుంది. గొంతుపై కాలితో నుదిమేసి ప్రశ్నించకుండా అభాగ్యురాలిని చేస్తున్నారు. అన్యాయం జరిగిందని వెళితే చివాట్లు పెడుతున్నారు. మానసిక క్షోభకు గురిచేస్తున్నారు. శారీరకంగా సంతృప్తి పరచాలని శవాన్ని చేస్తున్నారు. చీకటి గదిలో బంధించి చిద్రవద్రం చేస్తున్నారు. వరకట్నం పేరుతో కట్టుకున్నోడే కాలయముడిగా మారుతూ అనునిత్యం నరకయాతన చూపిస్తున్నారు. మహిళా ఏదో మూలన ప్రతి రోజు ఎన్నో వేదనలతో హింసలకు గురవుతూనే ఉంది. మారుతున్న సమాజంలో మహిళ ఎంత ఉన్నత స్థాయిలో ఉందో.. అదే స్థాయిలో అణగదొక్కబడుతోంది. సమాజంలో బయటకు రాలేక, ప్రశ్నించలేక, ఆవేదనతో మగ్గిపోతోంది. న్యాయం కోసం అనునిత్యం చేసే పోరాటం ఆమె జీవితం, వెలుగులోకి రాని జీవన కథలు ఎన్నో చీకటికి చిదిలమవుతూ అభాగ్యురాలుగా మిగిలిపోతున్నారు.

**ప్రతి అడుగులోనూ ఆటంకాలే..**

సమాజంలో తనకంటూ ఓ గుర్తింపు ఉండాలని ఎందరో మహిళలు బానిస సంకెళ్లు తెంచుకున్నారు. కానీ ప్రతి అడుగులో ఆటంకాలే అనుభవించారు. కుంటుంబాన్ని పోషించాలని జీవన భృతికోసం చేసిన ఆమె ప్రయాణంలో ఎన్నో అవరోధాలు భరించింది. ఇంట్లోనూ, ఇంటి బయట, పని ప్రదేశాల్లో, దైవ దర్శనాల్లో ఎక్కడైనా మహిళా మానసికంగా ఆర్థికంగా, శారీరకంగా, లైంగికంగా, సామాజికంగా, సంప్రదాయంగా, డిజిటల్లోనూ వేదింపులకు గురైంది. సాయంకోసం వెళ్తే ఆడవారిని అబలగా సృష్టిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు. నేడు మహిళలు ఎన్నో గాయాలను, అవమానాలను, ఆటంకాలను ఓదారుస్తూ జీవితాన్ని నెట్టుకువస్తున్నారు.

**కట్టు కన్నోడే కాలయముడై... తోబుట్టువులే రాక్షషులుగా మారుతూ...**

రక్తసంబంధాలు రక్షణగా నిలవాల్సిన చోట్లే



ఆడవారికి భయాన్ని సృష్టిస్తున్నాయి. కట్టుకున్నోడే కలయముడిగా మారుతున్నాడు. తోడుగా ఉండాల్సిన తోబుట్టువులే రాక్షసులుగా మారుతూ... మహిళల జీవితాలను చీకటిలోకి నెడుతున్నారు. ఆస్తుల సంపకాల పేరుతో ఆమెను వేరు చేస్తున్నారు. విశ్వాసాన్ని వంచించి, బంధాలను మోసం చేస్తూ.. అక్క చెల్లెళ్ల గౌరవాన్ని తుంచేస్తున్న ఘటనలు సమాజాన్ని కలవరపెడుతున్నాయి. న్యాయం కోసం వెళ్తే నోరు మూసేస్తున్నారు.. అన్యాయం జరిగిందని ముందుకు వచ్చిన మహిళల స్వరాన్ని అణచివేస్తున్నారు. అధికార, డబ్బు వ్యామోహంతో నిజాన్ని అబద్ధంగా చిత్రీకరిస్తున్నారు. ఫిర్యాదు చేయాలంటే భయపడేలా హింసకు గురిచేస్తున్నారు. మాట్లాడితే అవమానిస్తున్నారు. న్యాయం కోరితే నోరు మూసేయమని హెచ్చరిస్తున్నారు. సహాయం చేయాల్సిన వ్యవస్థలే అడ్డుగా నిలుస్తూ. బాధితులనే మౌనంలోకి నెట్టేస్తున్న దుస్థితి మరింత ఆందోళన కలిగిస్తోంది.

**దైవ దర్శనాల్లోనూ.....**

ఆధ్యాత్మికత కోసం వెళ్లే దేవాలయాల్లో కూడా మహిళలకు భద్రత లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. పూజారులే మహిళలను ప్రేమ పేరుతో వంచించి హత్యలు చేసిన సంఘటలను నగరంలో గతంలో చూసినవే, ఇప్పటికీ మతం పేరుతో, ప్రేమ పేరుతో, వ్యాధుల పేరుతో అనేక రకాలుగా హింసకు గురవుతున్నారు. దైవ దర్శనం కోసం క్యూలలో నిలబడితే మహిళలు తోసిపుచ్చడం, అసభ్య ప్రవర్తన, అనుచిత స్పర్శలకు గురవుతున్నారు. పవిత్రతకు ప్రతీకలైన ప్రదేశాల్లోనే ఇలాంటి ఘటనలు జరగడం సమాజం దిగజారుతున్నతనానికి నిదర్శనం.

**అసుపత్రులలో వేధింపులే..**

ప్రాణాలను కాపాడాల్సిన ఆసుపత్రులే కొన్ని చోట్ల భయానక పరిస్థితులను కల్పిస్తున్నారు. అనారోగ్యంతో వచ్చిన మహిళలను మత్తు మందు ఇచ్చి లొంగదీసుకొని చిత్రహింసలకు గురిచేస్తున్నారు. వెలుగులోకి వచ్చినా.. కొన్ని విశబ్దాలే నిదర్శనం.. నగరంలో గత రెండు నెలల క్రితం జరిగిన ఓ ఘటన సమాజాన్ని కలవరపెడుతోంది. ప్రభుత్వ వైద్యుడిగా పనిచేస్తూ.. ప్రైవేటు ఆసుపత్రిని నిర్వహిస్తూ.. వైద్య వృత్తిని కవచంగా చేసుకొని, తన వద్ద పనిచేసే మహిళలు, వైద్యం కోసం వచ్చే రోగులను మోసం చేసి... మత్తుమందులు ఇచ్చి లైంగిక దాడులకు పాల్పడుతున్నాడని బాధితుల ఆరోపణలు తీవ్రతరమయ్యాయి. అంతేకాదు... ఆ దారుణాలను వి డియోలుగా చిత్రీకరించి బ్లాక్ మెయిల్ చేస్తూ, సంవత్సరాలుగా వేధింపులకు గురిచేస్తున్నాడని బాధిత మహిళ ఆవేదన చెందిందని వార్తలు వినిపించాయి. నోరు లేని మూగజీవుల్లా మార్చి.. బాధితులను మానసికంగా, శారీరకంగా నశింపజేస్తున్న ఈ ఘటనల్లో మైనర్ బాలికలు కూడా ఉన్నారనే సమాచారం మరింత కలవర పెడుతోంది. న్యాయం కోసం వెళితే బాధ కల్గించే సంఘటన ఎదురైంది బాధితురాలికి, పోలీస్ స్టేషన్లను ఆశ్రయించినా న్యాయం దొరకకపోవడం. ఫిర్యాదు చేయడానికి వెళ్లిన మహిళలను అవమానించడం. అసభ్యంగా ప్రశ్నించడం, వారి గోప్యతను కూడా కాపాడకపోవడం వంటి ఆరోపణలు తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. భరోసా కేంద్రాలు కూడా బాధితులకు భరోసా ఇవ్వలేకపోతున్నాయనే వాస్తవం మరింత బాధాకరంగా మారింది. పాడై పోయావా అని అవిభ్య పదజాలంతో మానసికంగా మళ్లీ వేధింపులకు గురిచేశారని బాధితులు వాపోతున్నారు. నిందితుడు డబ్బు ప్రభావంతో అరెస్టు తప్పించుకుని స్వేచ్ఛగా స్వేచ్ఛగా తిరుగుతున్నాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి. సమాజంలో బయటకి రాని ఎన్నో సంఘటనలతో అనునిత్యం మహిళ వేదనలు అనుభవిస్తూనే ఉంది. అయినా మహిళా ఇంకా బరిస్తూనే ఉంది. బాధ్యతను నిర్వహిస్తునే ఉంది.

**చట్టం ఎల్లప్పుడు రక్షణగా నిలుస్తోంది. – ప్రముఖ ప్యామిలీ కౌన్సిలర్ సీనియర్ న్యాయవాది..లక్ష్మి కట్ట**



మహిళలపై పెరుగుతున్న వేధింపుల నేపథ్యంలో చట్టం ఎల్లప్పుడు రక్షణగా ఉంటుందని ప్రముఖ ప్యామిలీ కౌన్సిలర్ సీనియర్ న్యాయవాది లక్ష్మి కట్ట స్పష్టం చేశారు. బాధితులు భయపడకుండా చట్టాన్ని ఆశ్రయించాలి. వేధింపులకు గురైన మహిళలు ముందుగా సమీప పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలి. పోలీసులు కేసు నమోదు చేయకపోతే ఉన్నతాధికారులు లేదా కోర్టును ఆశ్రయించే హక్కు ఉంది. సంఘటన ఎక్కడ జరిగినా ఏ పోలీస్ స్టేషన్లోనైనా "జీరో ఎఫ్ఐఆర్" నమోదు చేయించుకోవచ్చు. మహిళల వాంగ్మూలాన్ని మహిళా పోలీస్ ద్వారానే తీసుకోవాలని, బాధితుల గోప్యతను కాపాడటం పోలీసుల బాధ్యత అని స్పష్టం చేశారు. మైనర్ బాలికలపై జరిగే దాడులపై పోక్సో చట్టం కింద కఠిన చర్యలు తప్పవని వివరించారు. పోలీసులు స్పందించకపోతే మెజిస్ట్రేట్ కోర్టును ఆశ్రయించి కేసు నమోదు చేయించుకోవచ్చని అవసరమైతే బాధితులకు రక్షణ కల్పించేలా కోర్టు ఆదేశాలు తీసుకోవచ్చని ఆమె తెలిపారు. భయంతో మౌనం పాటించడం సమస్యను మరింత పెంచుతుందని... ధైర్యంగా ముందుకు వచ్చి న్యాయం కోసం పోరాడాలని మహిళలకు లక్ష్మి కట్ట పిలుపునిచ్చారు.

## భారత జాతీయోద్యమ వీరుల ప్రాణ త్యాగాలు వెలకట్టలేనివి

### యం సి పిఐ(యు) హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి




**(హనుమకొండ జై భీమ్ న్యూస్)**

భారత దేశ విముక్తి కోసం బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా పోరాడుతూ నూనూగు మీసాల నవ యవ్వన వయస్సులో ఉరికొయ్యలకు వేలాడిన షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల ప్రాణ త్యాగాలు వెలకట్టలేనివని, వారి పోరాట స్ఫూర్తి నేటి విద్యార్థి ,యువతకు స్ఫూర్తిదాయకమని యం సి పి ఐ యు హన్మకొండ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి అన్నారు. ఈరోజు యంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా హనుమకొండ అంబేద్కర్ విగ్రహం వద్ద భారత జాతీయోద్యమ వీరులు షాహిద్ భగత్ సింగ్ గారి 95 వ వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఎన్ రెడ్డి హంసారెడ్డి గారు మాట్లాడుతూ.... దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం భారత జాతీయ ఉద్యమ వీరుల ఆకాంక్షలను పూర్తిగా విస్మరిస్తూ దేశ సార్వభౌమత్వాన్ని అమెరికా అగ్రరాజ్యానికి తాకట్టు పెడుతూ, దేశ సంపదను స్వదేశీ ,విదేశీ కార్పోరేట్ పెట్టుబడిదారులకు కట్టబెడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 79 సంవత్సరాల స్వాతంత్ర్య భారత దేశంలో ప్రభుత్వాలు దేశం లోని పేదలకు ఉచితంగా నాణ్యమైన సమాన విద్య ,వైద్యాన్ని అందించడం లో పూర్తిగా విఫలమయ్యారని తెలిపారు. మోడీ ప్రభుత్వం దేశంలోని రాజ్యాంగ బద్ధ సంస్థలను చెప్పు చేతుల్లో పెట్టుకొని దేశ సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీస్తూ, పౌరుల ప్రజాస్వామిక హక్కులను, భిన్నత్వంలో ఏకత్వ స్ఫూర్తిని, దేశ లౌకిక వ్యవస్థను విచ్ఛిన్నం చేసే కుట్రలకు పాల్పడుతున్నదన్నారు. ప్రశ్నించే గొంతులను అర్బన్ నక్సల్స్ అంటూ అన్యాయంగా ముద్ర వేసి అక్రమంగా జైల్లో నిర్బంధిస్తున్నారని మండిపడ్డారు. దేశంలో నూతన జాతీయ విద్యా విధానం- 2020 అమలు పేరిట విద్యార్థుల్లో శాస్త్రీయ విజ్ఞానం ,ప్రశ్నించే తత్వం కొరవడుతున్నదని, పాఠ్యపుస్తకాల్లో నుంచి జాతీయ ఉద్యమ వీరుల పోరాట త్యాగాలను, సమానత్వాన్ని బోధించే సోషలిస్టు భావాలను, డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతాలను తొలగించి, కుల, మత, మనువాద, అశాస్త్రీయ భావాలను ప్రవేశ పెట్టడంతో విద్యార్థుల్లో శాస్త్రీయ విజ్ఞానం ,ప్రశ్నించే తత్వం కొరవడి మత భక్తియే దేశభక్తి అనే భ్రమలను భావి భారత పౌరులకు కల్పిస్తున్నారని తీవ్రంగా ఆక్షేపించారు.నేటి విద్యార్థి, యువత భగత్ సింగ్, రాజ్ గురు,సుఖ్ దేవ్ ల పోరాట స్ఫూర్తితో విద్య ,ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం పోరాడాలని, ఇరాన్ పై ఇజ్రాయిల్ -అమెరికా కొనసాగిస్తున్న యుద్ధోన్మాధ దాడులను ఖండించాలని, దేశంలో రోజురోజుకు పెట్రేగిపోతున్న కుల, మతోన్మాద పాసిజాన్ని అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు మాదం తిరుపతి రాష్ట్ర కమిటీ సభ్యులు కర్ర రాజిరెడ్డి గడ్డం నాగార్జున మాస్ సావిత్రి మాలోతు రాజేష్ నాయక్ పార్టీ సభ్యులు అన్నబోయిన ప్రేమలత మాటెడ మొగిలి తదితరులు పాల్గొన్నారు.

# "ఇ".. ఇంకెవ"రి"..ప్రాణాలు తీసుకుంటారు

**ర్యాగింగ్ భూతానికి బలైన శ్రీవిద్య**
**పకడ్బందీ నివేదికను సిద్ధపరచిన కమిటీ**
**జ్యూడిషరి విచారణకు ఆదేశించినట్లు సమాచారం**
**శ్రీవిద్య మరణం వెనకాల ఎంతటి అధికా"రి" శక్తులున్న వదిలేది లేదు**
**శ్రీవిద్య మరణంపై ఆంటీ ర్యాగింగ్ కమిటీ మౌనమేంది**
**అందరూ స్పందిస్తున్న ర్యాగింగ్ కమిటీ స్పందించకపోవడం విచారకరం**
**శ్రీవిద్య దాడి వెనకాల దాగి ఉన్న అదృశ్య శక్తులు " ఇ"వరు దాడి వెనకాల పలువురు అధికారులు హస్తం కలదని తెలుస్తుంది**
**దాడికి పాల్పడిన సీనియర్లపై చర్యలు ఎక్కడ**
**కేయూలో పెరిగిపోతున్న అసాంఘిక శక్తి ఆగడాలు**

**హైదరాబాద్, జై భీమ్ డెస్క్**

కాకతీయ విశ్వవిద్యాలయంలో ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ విభాగానికి చెందిన పి.శ్రీవిద్య ఆత్మహత్య మరణం వెనకాల దాగివున్న రహస్యశక్తుల ఆగడాలను కుట్రలను కుయుక్తులను విచారణ రూపంలో వెలుగులోనికి తీసుకొచ్చి బాధ్యులను కఠినంగా శిక్షించాలని కాకతీయ విశ్వవిద్యాలయంలో అధికారికంగా వేయబడిన కమిటీ విశ్వవిద్యాలయ ప్రిన్సిపాల్ ఆచార్య టి. మనోహర్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం నివేదికను విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులకు సమర్పించినట్లు విశ్వాసనీయ సమాచారం.కమిటీలో శ్రీవిద్య మరణానికి సంబంధించిన విషయాలపై లోతైన విచారణ జరిగిందని అందులో భాగంగానే పలువురు ప్రధానులను విచారణ జరిపినట్లు తెలుస్తుంది.శ్రీవిద్య ఆత్మహత్య చేసుకునే వరకు తనపై భయంకరమైన వేధింపులు జరిగాయని తన ఒంటిపై ఉన్న దెబ్బలను పరీక్షిస్తుండగా షోల్డర్ రిస్ట్ రిబ్,చెవి భాగంలో బలమైన గాయాలు తగిలినట్లుగా ఉన్నాయని వాటి ఆధారంగా శ్రీవిద్య పై విచక్షణారహితమైన భౌతిక దాడి జరిగినట్లుగా విద్యార్థి మేధావులు ఆరోపిస్తున్న ఆరోపణలు నిజ నిర్ధారణకు వస్తున్నాయన్నారు.కమిటీ ఇచ్చిన నివేదికలో భాగంగా అన్ని కోణాల్లో విచారణ జరిపిన కమిటీ జ్యూడీషరీ విచారణకు ఆదేశిస్తుండడంతోపాటు పోలీస్ ఉన్నతాధికారులచే అన్ని కోణాల్లో విచారణ చేపట్టి విద్యార్థినీల మొబైల్ ఫోన్ల ఆధారంగా సిడిఆర్ రికార్డులను వెలుగులోనికి తెస్తూ హాస్టల్ మెస్ అటెండెన్స్ ఆధారంగా శ్రీవిద్యను హాస్టల్లో రెండు రోజులు నిర్బంధించిన విధానంపై క్షేత్రస్థాయి విచారణ జరగాలని వాటన్నిటిని పరిగణలోకి తీసుకొని ప్రతి అంశంపై కులంకుషమైన సమాచారాన్ని సేకరించిన కమిటీ పకడ్బందీ నివేదికతో కేసు విచారణకు ఆదేశించినట్లుగా తెలుస్తుంది.కేయూలో సోషల్ సైన్స్ విభాగానికి చెందిన ప్రఖ్యాత గాంచిన ఒక ఆచార్యునికి స్వయాన తమ్ముడి కూతురు అయినందున శ్రీవిద్య మరణంపై ఎక్కడ లేని విధంగా చర్చ జరుగుతుందని అందులో భాగంగానే ఇకపై "ఇ"లాంటి సంఘటనలు ఎప్పుడూ పునరావృతం కాకుండా ఉండటం కోసం విద్యార్థి సంఘాల నేతలు ఉద్యమాలు చేస్తున్నారని శ్రీవిద్యకు, శ్రీవిద్య కుటుంబానికి న్యాయం జరిగే వరకూ పోరాడుతూనే ఉంటామంటూ ఒకవైపు విద్యార్థి నేతలు బహిరంగంగా ప్రకటనలు ఇస్తూనే మరోవైపు పోరాటాలను ఉధృతం చేసే విధంగా ముందుకు సాగుతున్నారని క్యాంపస్లో చర్చ సాగుతుంది.

**ఆంటీ ర్యాగింగ్ కమిటీ "ఇ"క్కడ.**

శ్రీవిద్య మరణవాంగ్మూలం ఆధారంగా తనపై బలమైన భౌతిక దాడితో పాటు క్షేత్రస్థాయి ర్యాగింగ్ జరిగిందని పక్కాగా తెలుస్తున్నప్పటికిని శ్రీవిద్య మరణం పట్ల స్పందించని వ్యక్తి లీడర్ లేదంటూ అందరూ సూటిగా తెలియవస్తుండగా. కాకతీయ విశ్వవిద్యాలయంలోని ఆంటీ ర్యాగింగ్ కమిటీ ఇప్పటివరకు స్పందించకపోవడం వెనకాల దాగివున్న రహస్య మర్మం ఏమిటో ఎవ్వరికి చిక్కడం లేదు.ఆంటీ ర్యాగింగ్ కమిటీలో ప్రముఖులంతా అధికార పదవుల్లో ఉన్నతమైన స్థానాల్లో ఉన్న వారేనని అలాంటి వాళ్లంతా శ్రీవిద్య మరణంపై ఇక్కడ మాట్లాడకపోవడం వల్ల పలురకాల అనుమానాలు వ్యక్తమవుతున్నాయని విశ్వవిద్యాలయ మేధావులు భావిస్తున్నారు.అసలు కైతే అందరికన్నా ముందు ఆంటీ ర్యాగింగ్ కమిటీ ముందుగా స్పందించి కేసు పురోగతిపై నిజనిర్ధారణకు రావాల్సి ఉంటుండగా.కాకతీయ విశ్వవిద్యాలయంలో శ్రీవిద్య మరణంపై వేసిన కమిటీ పకడ్బంధి




నివేదికను సిద్ధపరిస్తే కాకతీయ విశ్వవిద్యాలయంలో కేవలం ఆంటీ ర్యాగింగ్ సెల్ కు సంబంధించిన కమిటీ జడ పత్తా లేకుండా పోవడం అందులో "ఇ"వరికి తోచిన విధంగా వాళ్ళు మాట్లాడుతూ సమస్యపై స్పందించకుండా దాటవేస్తున్న విధానం పలు అనుమానాలకు దారితీస్తుంది.కమిటీ నివేదిక ఆధారంగా నైనా శ్రీవిద్యకు, శ్రీవిద్య కుటుంబానికి న్యాయం జరగబోతుందని ఆశించాల్సి ఉంది.ఖమ్మం మధిరలో ఇప్పటికే సీనియర్ విద్యార్థినిలపై పలు రకాల సెక్షన్ లతో కూడిన ఎఫ్ఐఆర్ నమోదు చేయబడినట్లు విశ్వసనీయ సమాచారం.తక్షణ కర్తవ్యంలో భాగంగా శ్రీవిద్యపై దాడి చేసిన విద్యార్థినులపై ఇప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఎంతో బాధాకరం.ర్యాగింగ్ కమిటీకి శ్రీవిద్య మరణంపై ఏమాత్రం శ్రద్ధ లేనప్పుడు కమిటిలోని సభ్యులందరూ నైతిక బాధ్యత వహిస్తూ తక్షణమే అధికార పదవులకు రాజీనామాలు చేసి తక్షణ కర్తవ్యంలో భాగంగా వాళ్ళ నిజాయితీని నిరూపించుకోవాలని విశ్వవిద్యాలయ సమాజం డిమాండ్ చేస్తుంది. ఆంటీ రాగింగ్ కమిటీలో "ఇ"వ"రి" అనే అసాంఘిక శక్తి కేవలం వాడి ప్రోత్బలం వల్లనే ఆంటీ ర్యాగింగ్ కమిటీ ఇప్పటివరకు స్పందించడం లేదని అలాంటి వాడిని ఖచ్చితంగా శిక్షించాలని యూనివర్సిటీ సమాజం పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తుంది. ఆంటీ ర్యాగింగ్ కమిటీలో ఉన్న అధికారులంతా, సభ్యులంతా కేవలం పదవులకు మాత్రమే కట్టుబడి ఉన్నారు తప్ప ఒక్క కాడ కూడా శ్రీవిద్య మరణంపై ప్రస్తావించిన దాఖలాలు లేవని స్పష్టంగా తేలిపోతుంది.కమిటీ నివేదికపై ఎవరికి అనుమానాలు అవసరం లేదని దానికి భిన్నంగా ఆంటీ ర్యాగింగ్ కమిటీ స్పందించిన విధానంపై స్పష్టత రావాల్సి ఉంది. ఆంటీ ర్యాగింగ్ కమిటీలో మహిళా అధికారులు కూడా ఉంటుండగా ఇప్పటివరకు ఎవరూ స్పందించకపోవడం శ్రీవిద్య మరణాన్ని అంతలా చులకనగా చూస్తుండడంతో పాటు కేయూలో అసాంఘిక శక్తుల ఆగడాలను పెంచి పోషించడం కోసం కమిటీలో ఉన్న "ఇ"తడే ఇప్పటివరకు ఎవర్ని స్పందించకుండా అడ్డుపడుతున్నారని విశ్వవిద్యాలయం మేధావులు తీవ్రంగా హెచ్చరిస్తున్నారన్నారు. కమిటీ నివేదికతో పాటు పోలీసు ఉన్నతాధికారులకు పెట్టబోయే లేఖలో మొట్టమొదట కేయూ అధికారులపై విచారణ కొనసాగించాలని విద్యార్థి సంఘాలు పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నాయి. ఇరువర్గాల విద్యార్థినిలు పోలీస్ స్టేషన్లో సుమారుగా ఐదున్నర గంటల పాటు ఎందుకు ఉంచాల్సి వచ్చిందంటూ శ్రీవిద్య తల్లిదండ్రులు సూటిగా అడుగుతున్నారు.పక్కా ప్లాన్ తో శ్రీవిద్యను మానసికంగా వేధించి ఆత్మహత్యకు పాల్పడే విధంగా చేశారని" ఇం"దులో ఒకరిద్దరూ అధికారుల హస్తం ఉందంటూ వారెవరో బయటకు రావాలంటూ విద్యార్థి సంఘాలు పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నాయి.ఆంటీ రాగింగ్ కమిటీ సభ్యులంతా అధికార పదవులకు తక్షణమే రిజైన్ చేయాలని విశ్వవిద్యాలయం డిమాండ్ చేస్తుంది.ఆడపిల్లను రక్షించలేని ఆంటీ ర్యాగింగ్ కమిటీ ఇంకెవరి కోసం పనిచేయాలనుకుంటున్నరో ఇంకెవ"రి" ప్రాణాలు తీయాలనుకుంటున్నారో బహిరంగంగా వెల్లడిస్తే బాగుంటుందని విశ్వవిద్యాలయ సమాజం చీకొడుతుంది.ఇందులో "ఇ"క్కడ ఒకే ఒక్క అనుమానాస్పదుడి ప్రమేయంపై పెద్ద ఎత్తున సందేహాలు వెల్లువడుతున్నాయని పొరపాటున వాడి ప్రమేయం గనుక ఉన్నట్లు నిర్ధారణకు వస్తే విశ్వవిద్యాలయ అధికారులు వాన్ని కావాలని అధికార హోదాలో పెట్టినందుకు ముఖం "ఇ"క్కడ పెట్టుకోవాల్సి వస్తుందో వేచి చూడాలి.శ్రీవిద్య మరణం యువతకు ఒక గుణపాఠం కావాలని బంగారాలాంటి శ్రీవిద్యను పొట్టన పెట్టుకున్న "ఇ"వడిని "ఇ"ట్టి పరిస్థితిలో వదిలేది లేదంటూ విద్యార్థి మేధావుల సమాజం హెచ్చరిస్తుంది.

# రాజీతో సమస్యలను పరిష్కరించుకోండి

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పిలుపు



**వరంగల్, 23 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

ఈ నెల 28వ తేదీ జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సూచించారు. ఈ సందర్భంగా వరంగల్ కమిషనరేట్ పోలీసులు రూపొందించిన వాల్ పోస్టర్లను ఆయన విడుదల చేశారు. సీపీ మాట్లాడుతూ, లోక్ అదాలత్ ద్వారా రాజీ పడదగిన వివిధ రకాల కేసులను త్వరితగతిన పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ వివాదాలు, ఆస్తి విభజన కేసులు, కుటుంబ మరియు వైవాహిక సమస్యలు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ వంటి కేసుల్లో ఇరువర్గాలు పరస్పరం రాజీకి రావచ్చని తెలిపారు. “రాజీనే రాజమార్గం” అని పేర్కొన్న సన్ ప్రీత్ సింగ్, చిన్న చిన్న వివాదాలను పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం, డబ్బు వృథా చేసుకోవద్దని ప్రజలకు సూచించారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ కల్పించిన ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని కోరారు. జిల్లాలోని పోలీస్ అధికారులు, కోర్టు విధుల్లో ఉన్న సిబ్బంది రాజీ పడదగిన కేసులను గుర్తించి, ఇరువర్గాల వారికి కౌన్సిలింగ్ నిర్వహించి అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. తమ కేసుల్లో రాజీ కోరుకునే వారు సమీప పోలీస్ అధికారులను సంప్రదించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు వేగవంతమైన న్యాయం అందుతుందని సీపీ స్పష్టం చేశారు.

# తేదీ 23/03/2026 హనుమకొండ అశోక్ జంక్షన్

విద్యారంగాన్ని విస్మరించిన రేవంత్ రెడ్డి

కాంగ్రెస్ మేనిఫెస్టోలో విద్యారంగానికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

డిఎస్ఎ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ

డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ విద్యార్థి ఆధ్వర్యంలో బడ్జెట్ పత్రాలను దహనం






**(హనుమకొండ జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా కేంద్రంలోని అశోక జంక్షన్లో డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యాశాఖకు తీవ్ర అన్యాయం చేశారని విద్యాశాఖ బడ్జెట్ పత్రాలను దహనం చేశారు ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ మాట్లాడితే తెలంగాణ రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి కేవలం నామమాత్రపు కేటాయింపులే కేటాంచడాన్ని డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నట్లు, కొఠారి కమిషన్ ఆధారంగా రాష్ట్ర బడ్జెట్లో కనీసం 30% నిధులు కేటాయించాలని కమిషన్ తెలియజేసింది దాన్ని గాలికి వదిలేసి, డొంక తిరుగుడు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో విద్యా రంగానికి 15శాతం నిధులు కేటాయిస్తామని చెప్పి తీరా అధికారంలోకి వచ్చాక నామమాత్రపు నిధులను 26,674కోట్లు అనగా బడ్జెట్ లో 8.22శాతం నిధులను మాత్రమే కేటాయిస్తూ చేతులు దులుపుకుందని వారు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. గత పాలకుల వలే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రభుత్వ రంగ విద్యా వ్యవస్థను నీరుగార్చే ప్రయత్నమే చేస్తున్నదని, ఇప్పటికే రాష్ట్రములో దాదాపు ఎనమిది వేల కోట్ల ఫీజు రీంబుర్స్మెంట్, స్కాలర్షిప్స్ బకాయిలు ప్రభుత్వాలు విడుదల చెయ్యకుండా విద్యార్థుల పై చదువులకు ఆటంకం కలిగిస్తూ ప్రస్తుత బడ్జెట్లో విద్యారంగానికి నామమాత్రపు కేటాయింపులే కేటాయించడం అంటే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రభుత్వ విద్యా వ్యవస్థపై కాపట ప్రేమను చూపిస్తుందనీ, ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతం కోసం, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు పునాధుల కోసం బడ్జెట్ ను సవరించి వెంటనే విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. లేని యెడల విద్యారంగ పటిష్టత కోసం భవిష్యత్తు ప్రణాళికను సిద్ధం చేసుకొని రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలకు పిలుపునిస్తామనీ వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాజ్ కుమార్,కమల్, వంశీ,సంపత్,రాజేష్,భానుప్రతాప్,లావణ్య,సృజన,రమ్య,అంజలి,అక్షిత, నాగేశ్వరీ,శివానీ తదితరులు పాల్గొన్నారు

# ప్రొఫెసర్ లింగమూర్తి గొప్ప పాలనా దక్షుడు





కేయూ, వైస్ ఛాన్సలర్ కర్నాటి ప్రతాపరెడ్డి

**(కేయూ జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయం పాలకుల్లో ప్రొఫెసర్ లింగమూర్తి గొప్ప పాలనా దక్షుడని కేయూ వీసీ కర్నాటి ప్రతాపరెడ్డి కొనియాడారు. ఇటీవల అకాల మరణం చెందిన కేయూ మాజీ వీసీ లింగమూర్తి సంస్మరణర్థం పూలే ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ అధ్యక్షతన ఆచార్య లింగమూర్తి యాది సభ ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆచార్య లింగమూర్తికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించి, అనంతరం మాట్లాడుతూ మానవతకు మారుపేరు ఆచార్య లింగమూర్తి అని కొనియాడారు. కేయూ జర్నలిజం విభాగం సెమినార్ హాల్ లో నిర్వహించిన ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైస్ ఛాన్సలర్ హాజరై లింగమూర్తి చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడారు. ప్రస్తుతం వర్సిటీలో ఉన్న పర్మినెంట్ ఉద్యోగులు లింగమూర్తి నియమించిన వాండ్లు 50 శాతం మంది ఉండడం, ఆయన పని తీరుకు ఇది గొప్ప నిదర్శనమన్నారు. ఉద్యోగ నియామకాల్లో వీసీల పాత్ర ఎంతో కీలకమని, వారిపై ఎంతో ఒత్తిడి ఉంటుందన్నారు. ముఖ్యంగా రిక్రూట్మెంట్ ను విజయవంతం చేయడంలో వీసి లింగమూర్తి గణనీయమైన పాత్ర పోషించారని ఆయన గొప్పతనాన్ని కొనియాడారు. 50 సంవత్సరాల కాకతీయ విశ్వవిద్యాలయం చరిత్రలో అభివృద్ధి కోసం తండ్లాడిన ముగ్గురు,నలుగురు వీసీలలో లింగమూర్తి ఒకరిని ఇలాంటి వీసిలు వస్తే విశ్వవిద్యాలయాలు ఎంతో మెరుగు పడతాయన్నారు. లింగమూర్తి గారు లేని లోటును ఎవరూ తీర్చ లేనిదని, ఆ కుటుంబ సభ్యులు ఈ బాధ నుండి కోలుకునేలా దేవుడు వారికి శక్తిని ప్రసాదించాలని ప్రార్థించారు. ఆయన యూనివర్సిటీకి చేసిన సేవలకు గాను స్మరించుకోవడం కోసం వచ్చే నెల మొదటి వారంలో యూనివర్సిటీ అధికారికంగా లింగమూర్తి సంస్మరణ సభ నిర్వహించనుందని విసి ప్రతాప్ రెడ్డి తెలిపారు. విద్యార్థులకు , టీచర్లకు ఉద్యోగులకు నిస్వార్థంగా లింగమూర్తి గారు 35 సంవత్సరాల పాటు సేవలందించడం ఎంతో గర్వకారణమని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఒత్తిళ్లు, ఇబ్బందులు అధిగమించి ఆయన సుదీర్ఘకాలం పాటు వైస్ చాన్సలర్ గా పని చేయడం చాలా గొప్ప విషయం అని, ఆయన ఆశయాలను మరింత ముందుకు తీసుకెళ్తామని వీసీ ప్రతాపరెడ్డి అన్నారు. ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ ఆచార్య కూరపాటి వెంకట్ నారాయణ మాట్లాడుతూ పదవులు వచ్చిన తర్వాత చాలామంది అధికారులు స్వార్థంతో ఆస్తులు పెంచుకునే పనిలో పడతారు కానీ దానికి విరుద్ధం లింగమూర్తి అని అన్నారు. కనీసం తన కుటుంబాన్ని కూడా పట్టించుకోకుండా యూనివర్సిటీకి సేవలందించారన్నారు. పదవిలో ఉన్నప్పుడు ఆర్ బాటలకు పోయే ఎంతోమందితో పోల్చితే,వారి పిల్లల పెళ్లిళ్లు కూడా చాలా సాధారణంగా జరిగాయని తెలిపారు. పదవుల కోసం ఎలాంటి అక్రమాలు చేయలేదని, కొంతమంది స్వార్థం కోసం ఆయనను బ్లాక్ మెయిల్ చేసి ఇబ్బంది పెట్టారన్నారు. ఒక విద్యావేత్తగా, పరిపాలకుడిగా ఆయన ఆదర్శ సేవలు అందించారని కొనియాడారు. ఆ కుటుంబ సభ్యులకు సమస్యలు ఏమైనా ఉంటే పరిష్కరించాలని సభలో ఉన్న వారికి సూచించారు. శాతవాహన యూనివర్సిటీ మాజీ వీసీ ఇక్బాల్ అలీ మాట్లాడుతూ ఎస్.ఆర్.ఆర్ కాలేజీలో చదివిన లింగమూర్తి మొదటి నుంచి ఎంతో బ్రిలియంట్ స్టూడెంట్ అని కొనియాడారు. నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన ఆయన ఎంఫిల్ లో టాపర్ గా నిలిచారని, అందరితో నిత్యం కాంటాక్ట్ లో ఉండడం ఆయన గొప్పతనం అని కొనియాడారు. మానవతావాదిగా ఆయన ఎంతో పేరు సంపాదించారని అన్నారు. స్టూడెంట్సు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులు, టీచర్లు, ఉద్యోగులు ఆయనలా సేవలందించాలన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య వి రామచంద్రం మాట్లాడుతూ ఆచార్య లింగమూర్తి ఆయనకు తండ్రి లాంటివారని సంబోధించారు. కేవలం లింగమూర్తి గారి వల్లనే తాను ఈ స్థానంలో ఉన్నానని గుర్తు చేసుకున్నారు. 1991 నుంచి తనకు మాజీ విసి లింగమూర్తితో అనుబంధం ఉందని తెలిపారు. ఎస్.డీ.ఎల్.సీ లో సైకాలజీ డిపార్ట్మెంట్ స్థాపించడానికి లింగమూర్తి ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఆయన లాంటి ప్రొఫెసర్లు, ఉద్యోగులు రావాలని, ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. మా కుటుంబమంతా సార్ కి సుపరిచితులని తెలిపారు. ఆయన మరణించిన రోజు కొన్ని అనివార్య కారణాలవల్ల తను నాన్ లోకల్ లో ఉండడం వల్ల హాజరు కాలేయకపోయానని ఆయన మరణ వార్త తెలిసి చాలా దుఃఖించానని తెలిపారు. ఆయన సేవలు యూనివర్సిటీ ఉన్నంతకాలం గుర్తుండిపోతాయన్నారు. ఈ యాది సభలో ఆచార్య లింగమూర్తి విశ్వవిద్యాలయానికి చేసిన సేవలకు గాను కాకతీయ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలకు ఆచార్య లింగమూర్తి ఇంజనీరింగ్ కళాశాలగా పేరు పెట్టాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయుల సంఘం కార్యదర్శి ఆచార్య వడ్డే రవీందర్, ఆచార్య ఏం సారంగపాణి, ప్రొఫెసర్ తౌటం శ్రీనివాస్, ప్రొఫెసర్ కుంట ఐలయ్య, ప్రొఫెసర్ బిక్షాలు, ప్రొఫెసర్ స్వర్ణలత, కేయు,పాలకమండలి సభ్యులు డాక్టర్ రమాదేవి, డాక్టర్ చిర్రరాజు, పూలే ఆశయ సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చందా మల్లయ్య పాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మెరుగు బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు డాక్టర్ తాదూరు శాస్త్రి, ఉపాధ్యక్షులు డాక్టర్ వెంకటయ్య, డాక్టర్ మమత, భార్గవి శర్మ రమేష్ నాయక్ కార్యదర్శి డాక్టర్ నల్లాని శ్రీనివాస్, బోధ నేతర సిబ్బంది నాయకులు వల్లాల తిరుపతి, యాదగిరి, మూర్తి, గిడియన్, పాస్ నాయకులు డాక్టర్ వంగల సుధాకర్, డాక్టర్ ఏ సంపత్ కుమార్, డాక్టర్ ఎం బ్రహ్మం, డాక్టర్ బి వీరేందర్, డాక్టర్ చాగంటి శ్రీనివాస్, డాక్టర్ రాజు నాయక్, తదితరులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

# భగత్ సింగ్,రాజు గురు,సుఖ్ దేవ్ పోరాట స్ఫూర్తితో సామ్రాజవాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం

**(హనుమకొండ జై భీమ్ న్యూస్)**

ఈరోజు హనుమకొండ అదాలత్ లోని అమరవీరుల స్తూపం వద్ద ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీ ఎస్ యూ) ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో కామ్రేడ్స్ షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల వర్థంతి సందర్భంగా నివాళ్లు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతూ పెట్టుబడి సామ్రాజవాదానికి వ్యతిరేకంగా భగత్ సింగ్ రాజు గురు సుఖ్ దేవ్ ల ఉద్యమ స్ఫూర్తితో యావత్ విద్యార్థి లోకం ఉద్యమించాలని ఈ దేశ స్వాతంత్రం కోసం నునుగు మీసాల వయసులోనే ప్రాణాలర్పించినటువంటి ముగ్గురు యువకిశోరు ల ఆశయాలను కొనసాగించాలని భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ లు కోరుకున్నటువంటి అంతరాలు లేని సమసమాజ స్థాపనకు సోషలిస్ట్ రాజ్యానికి తోడుపడాలని కోరారు. అంతేకాకుండా దేశంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొస్తున్నటువంటి మతోన్మాద విద్యా విధానాన్ని నూతన యుజిసి గైడెన్స్ కు,న్యూ ఎడ్యుకేషన్ పాలసీ 2020 కి యూనివర్సిటీలలో భూత సిద్ధాంతం ధర్మ సిద్ధాంతం వంటివి మూఢనమ్మకాలను మతపాచార కొత్త కోర్సులకు వ్యతిరేకంగా ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జ్యోతిరావు పూలే సామాజిక వేదిక కెటల ప్రసాద్ పిడిఎస్యు ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గ నాయకులు మోహన్, రాంబాబు, ప్రణయ్, సుబ్బు, ప్రవీణ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.






# దేశ స్వతంత్ర కోసం పోరాటంలో మొట్టమొదటి విప్లవ వీరుడు భగత్ సింగ్ కేవీపీస్

**(హనుమకొండ జై భీమ్ న్యూస్)**

కుల వివేక్ష వ్యతిరేక పోరాట సంఘం హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ ఈరోజు హనుమకొండ సుందరయ్య భవన్ రామ్ నగర్ జిల్లా కార్యాలయంలో కె వి పి స్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఘనమైన నివాళులు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి కె వి పేస్ జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శిమంద సంపత్ హాజరు అయి మాట్లాడుతూ భారతదేశంలో స్వతంత్ర పోరాటం కోసం 23 సంవత్సరాలయుక్త వయస్సులో దేశం కోసం ప్రాణాలర్పించిన మొట్టమొదటి విప్లవ వీరుడు భగత్ సింగ్ అని ఆయన స్ఫూర్తి భావితరాలకి ఎంతో ఆదర్శమని సామ్రాజ్యవాద పెట్టుబడి దారి వ్యవస్థ మన దేశానికి ఎంతటి ప్రమాదకరమో అప్పుడే తన యొక్క ఆలోచన విధానంతోటి ఈ దేశం నుండి బ్రిటిష్ ప్రభుత్వాన్ని పారదోలడం కోసంవెళ్లిపోవాలని చేసిన పోరాటం ఎంతో స్ఫూర్తిదాయకమని తను విదేశీ పరిపాలన వద్దు అని పార్లమెంటులో సైతం ఎలాంటి ప్రాణహాని కలగకుండా బెదిరింపుగా పొగ బాంబు వేస్తేనే నేరస్తునిగా చిత్రీకరించి రాజ్ గురు సుఖదేవ్ తన మిత్రులతో సహా బ్రిటిష్ ప్రభుత్వం ఉరి తీయడం జరిగిందని తన యొక్క జీవితాన్ని బలిదానం దేశ స్వతంత్రం కోసం చేసిన మహావీరుడని ఆయన కోరారు ప్రస్తుత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిస్థాయిలో సామ్రాజ్యవాద దేశాలకి తల దేశ ప్రజల ఆత్మగౌరాన్ని తాకట్టుపెట్టి పరిస్థితులు ఉన్నాయని భవిష్యత్తులో వీటన్నింటి అర్థం చేసుకొని భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో ముందుకి సాగినప్పుడు మాత్రమే తనకు ఘనమైన నివాళు లర్పించిన వాళ్ళం అవుతామని ఆయన కోరారు ఈ యొక్క కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వాంకుడోత్ వీరన్న గారు కెవిపిఎస్ జిల్లా నాయకులు రేణిగుంట్ల చందర్,కోడెపాక సదయ్య, కారు ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు

# అనుమానంతో భార్య హత్య - బైక్‌పై శవం తరలించిన భర్త అరెస్ట్

**షాద్‌నగర్, 23 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

అనుమానం పెనుభూతమై ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకున్న దారుణ ఘటన షాద్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. భార్య ప్రవర్తనపై అనుమానం పెంచుకున్న భర్త, ఆమెను కిరాతకంగా హత్య చేసి, మృతదేహాన్ని బైక్‌పై తరలించి పొలాల్లో పడేసిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మహబూబ్‌నగర్ జిల్లా వీరన్నపేటకు చెందిన పానుగంటి నర్సింలు (31), అదే ప్రాంతానికి చెందిన శోభ అలియాస్ శోభారాణి (33)ను నాలుగేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడు. వీరికి మూడేళ్ల కుమార్తె మమత ఉంది. శోభకు ముందుగా వివాహం కాగా, ఒక కుమారుడు కూడా ఉన్నాడు. కొంతకాలం సజావుగా సాగిన వీరి దాంపత్య జీవితం, నర్సింలు మద్యానికి బానిస కావడంతో విభేదాలకు దారి తీసింది. వేధింపులు భరించలేక శోభ తన కుమార్తెతో కలిసి రంగారెడ్డిగూడెంలో తన తల్లి వద్ద నివసిస్తోంది. ఈ క్రమంలో భార్యపై అనుమానం పెంచుకున్న నర్సింలు, ఆమెను హతమార్చాలని పథకం రచించాడు. ఈ నెల 21న "నీ కొడుక్కి సైకిల్ కొనిస్తాను" అంటూ శోభను మహబూబ్‌నగర్‌కు పిలిపించాడు. ఆమె కుమార్తెతో కలిసి రాగానే, తన గదికి తీసుకెళ్లి మద్యం సేవించాడు.




అక్కడ మళ్లీ గొడవ జరగడంతో, ముందుగా సిద్ధం చేసుకున్న గ్రానైట్ రాయితో ఆమె తలపై బలంగా కొట్టి హత్య చేశాడు. హత్య అనంతరం ఎలాంటి అనుమానం రాకుండా గది శుభ్రం చేసి, అర్ధరాత్రి సమయంలో మృతదేహాన్ని మూటకట్టి బైక్‌పై తీసుకెళ్లాడు. తన మూడేళ్ల కుమార్తెను కూడా అదే బైక్‌పై కూర్చోబెట్టుకుని, రంగారెడ్డిగూడెం శివారులోని ఓ పొలం గట్టున శవాన్ని పడేసి పరారయ్యాడు. మరుసటి రోజు ఉదయం స్థానికుల సమాచారంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. సాంకేతిక ఆధారాల ద్వారా నిందితుడి కదలికలను గుర్తించిన పోలీసులు, సోమవారం ఉదయం లింగంపల్లిలో అతన్ని అరెస్ట్ చేశారు. విచారణలో నిందితుడు తన నేరాన్ని అంగీకరించాడు. అతని వద్ద నుంచి ఒక సెల్‌ఫోన్, హత్యకు ఉపయోగించిన రాయి, రక్తపు మరకలున్న దుస్తులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసును త్వరితగతిన ఛేదించిన ఇన్‌స్పెక్టర్ కె. సీతారాం, ఎస్ఐలు సుశీల, శ్రీకాంత్, రాజేశ్వర్, శివరెడ్డిలను అధికారులు అభినందించారు. పోలీసుల చాకచక్యంతో నిందితుడు గంటల వ్యవధిలోనే అరెస్ట్ కావడం గమనార్హం.

## 25న జరిగే సమావేశానికి తూర్పు తాలూకా దళిత సంఘాల మాల నాయకుల సంపూర్ణ మద్దతు




**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**

కర్ణాటక రాష్ట్ర మాల సమాజానికి చెందిన శ్రీ జ్ఞాన ప్రకాశస్వామిజీ నాయకత్వంలో 25వ తేదీన బెంగళూరు నగరంలోని ఫ్రీడం పార్క్ లో నిర్వహించే భారీ నిరసన సమావేశానికి దళిత నాయకుడు బి.వి. వెంకటేష్ తన మద్దతును తెలిపారు. కడుగుడిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జాతీయ నాయకులైన మల్లికార్జున ఖర్గే, జి. పరమేశ్వర్, ప్రియాంక్ ఖర్గేలపై చేసిన అవమానకర వ్యాఖ్యలకు, హెచ్.సి. మహేదేవప్ప చిత్రపటాన్ని చెప్పులతో కొట్టి అపవిత్రం చేసిన ఘటనపై మాల వర్గాల నుండి నేడు తీవ్ర వ్యతిరేకత ఉందని అన్నారు. కడుగుడి సొన్నప్ప మాట్లాడుతూ భాస్కర్ ప్రసాద్ రాష్ట్ర రాజకీయాల్లో గొప్పతనం సాధిస్తానని చెబుతూ మన మధ్య అగ్గి రాజేయడం తగదని ఆయన అన్నారు. దళిత వర్గాలు ఈ విషయాన్ని అర్థం చేసుకుని తదనుగుణంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. శ్రీ జ్ఞాన ప్రకాశస్వామిజీ వారి పిలుపు మేరకు, బెంగళూరు తూర్పు తాలూకాలోని అన్ని సంస్థలు, సంఘాలు, నాయకులు మరియు వర్గాల వారు అంతర్గత రిజర్వేషన్ పై జరుగుతున్న అన్యాయం కోసం పెద్ద ఎత్తున పోరాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో బెలతురు వెంకటేష్, డిపిఐ రాజన్న, ఎస్.కె.వెంకటేష్, ప్రవీణ్, అన్నయ్య, మునిస్వామి, హిరందహళ్లి నాగేష్, బాబు, రమేష్, అదురు గణేష్, ఎస్.కె మదేశ్, క్రిస్టోఫర్, డిచ్చి రాజన్న, ఫతీమ, లక్ష్మి తదితరుల రాష్ట్ర అధ్యక్షులు, అనేక సంస్థల నాయకులు పాల్గొన్నారు.

## ధన్వంతరి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం

భారతీయ ఋషి పరంపర గొప్పది" కేయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి



**(కేయూ జై భీమ్ న్యూస్)**

కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి భారతీయ ఋషి పరంపర గొప్పదని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ ఫార్మసీ కళాశాల స్వర్ణోత్సవ సంబరాల సందర్భంగా నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలలో భాగంగా ధన్వంతరి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం సోమవారం ఉదయం కళాశాల ప్రాంగణంలో జరిగింది. ఫార్మసీ కళాశాల స్వర్ణోత్సవ సంబరాల కమిటీ ఆధ్వర్యంలో లెక్చర్లు, స్మారక ఉపన్యాసాలు, గోల్డ్ మెడల్స్ ప్రదానం, ల్యాబ్‌ల ఆధునీకరణ వంటి కార్యక్రమాలను కమిటీ రూపకల్పన లో చేపట్టారు. ఈ క్రమంలో కళాశాల పూర్వ విద్యార్థి, హనుమకొండలోని ఆరోగ్య ఫార్మసీ యజమాని అందె కిరణ్ కుమార్ ఆర్థిక సహకారంతో, ప్రిన్సిపాల్ ఆచార్య జే. కృష్ణవేణి అధ్యక్షతన నిర్వహించిన "ధన్వంతరి విగ్రహ ప్రతిష్ట" కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ ముఖ్య అతిథిగా పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జ్ఞాన వ్యవస్థ కేవలం ఆధ్యాత్మికతకే పరిమితం కాకుండా వైద్యం (ఆయుర్వేదం), గణితం, ఖగోళ శాస్త్రం వంటి అనేక రంగాలను ఆవరించి ఉందన్నారు. ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్ గొప్పదని, ఋషులు కేవలం ప్రేరణనిచ్చేవారు మాత్రమే కాకుండా జ్ఞాన ప్రదాతలని పేర్కొన్నారు. అటువంటి మహనీయులలో ధన్వంతరి ఒకరని తెలిపారు. ప్రకృతితో సమన్వయం కలిగి జీవించడం భారతీయ జ్ఞాన వ్యవస్థలో ప్రధాన సిద్ధాంతమని, నేటి వేగవంతమైన జీవనశైలిలో కూడా ఇది మనిషికి శారీరక, మానసిక శాంతిని అందిస్తుందని వివరించారు. ఆరోగ్య దేవుడైన ధన్వంతరి ద్వారా ఆయుర్వేదం మరియు సాంప్రదాయ వైద్య విధానాల ప్రాముఖ్యత వెలుగులోకి వచ్చిందన్నారు. అలాగే 1980, 1990 దశకాలలో విశ్వవిద్యాలయ ఫార్మసీ కళాశాల ప్రపంచ స్థాయి ఖ్యాతి సాధించిందని, ఇక్కడి విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా స్థిరపడ్డారని గుర్తుచేశారు. మందుల తయారీ, నాణ్యత పరీక్షలు, సరైన వినియోగం వంటి అంశాలను ఈ విగ్రహం స్మరింపజేస్తుందని పేర్కొన్నారు. నేటి అధ్యాపకులు, విద్యార్థులు కూడా ఆ దిశగా కృషి చేయాలని సూచించారు. ధన్వంతరి విగ్రహ ప్రతిష్టకు సహకరించిన పూర్వ విద్యార్థి అందె కిరణ్ కుమార్‌ను శాలువా, జ్ఞాపిక తో అభినందించారు. ఈ కార్యక్రమంలో డీన్ ఆచార్య ఎన్. ప్రసాద్, ఆచార్య గాదె సమ్మయ్య, ఆచార్య స్వరూప రాణి, డాక్టర్ షాహేదా, డాక్టర్ నాగరాజు, విశ్రాంత ఆచార్యులు ఆచార్య వి. కిషన్, ఆచార్య వీరేశం, ఆచార్య అచ్చయ్య, ఆచార్య రవికుమార్, సహాయ రిజిస్ట్రార్ ప్రణయ కుమార్, విద్యార్థులు, పరిశోధకులు, బోధనా మరియు బోధనేతర సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పింగిళి డిగ్రీ కళాశాలలో రేపు ప్రారంభం కానున్న రెండు రోజుల జాతీయ సదస్సు




**(హనుమకొండ జై భీమ్ న్యూస్)**

పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ ,పీజీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) హనుమకొండ ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీ ( ఐ సీ సీ )మహిళా సాధికారత విభాగం సంయుక్త ఆధ్వర్యంలో మార్చి 24 , 25 తేదీలలో" డిగ్నిటీ అండ్ డ్రైవ్, ఫ్యూయలింగ్ ఉమెన్స్ సేఫ్టీ అండ్ గ్రోత్ ఇన్ ఇండియా "అనే అంశంపై నిర్వహించబడే రెండు రోజుల జాతీయ సదస్సుకు ఒక విశిష్టత ఉందనీ కళాశాల ఏర్పడి అరవై వసంతాల వజ్రోత్సవ శుభ సందర్భంగా ఈ సదస్సును నిర్వహిస్తున్నామనీ, ఈ సదస్సులో ముఖ్య అతిథిగా హన్మకొండ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ దారా కవిత, విశిష్ట అతిథిగా వరంగల్ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ వి. పద్మావతి, కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ సోషియాలజీ ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత గౌరవ అతిథిగా విచ్చేసి కీలకోపన్యాసం చేస్తారని, ఇతర విశ్వ విద్యాలయాల ఆచార్యులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు ఈ సదస్సులో పాల్గొని తమ అమూల్యమైన సందేశాలు ఇస్తారని, ఈ జాతీయ సదస్సు విద్యార్థినిలకు, పరిశోధకులకు,అధ్యాపకులకు ఉపయుక్తంగా ఉంటుందని కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్ట్ నెంట్ ప్రొఫెసర్ బి చంద్రమౌళి ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అన్నారు.సదస్సు కన్వీనర్ ప్రొఫెసర్ ఎం. ప్రశాంతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. పి .అరుణ మాట్లాడుతూ రూసా పి .ఎం ఉష ( ప్రధానమంత్రి ఉచ్చతర్ శిక్ష అభియాన్) హైదరాబాద్ వారి సహకారంతో నిర్వహించనున్న ఈ రెండు రోజుల జాతీయ సదస్సులో ప్రభుత్వ మరియు ప్రైవేటు సంస్థలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి వారి హక్కులను, స్వాభిమానాన్ని కాపాడటానికి ఈ సదస్సు ఉపయోగపడుతుందని అన్నారు. మహిళా ఉద్యోగులు, ఆచార్యులు, మేధావులు, విద్యావేత్తలు,అధ్యాపకులు,పరిశోధకులు, విద్యార్థులు ఈ సదస్సులో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో ఐ క్యూ ఎ సి కో ఆర్డినేటర్ డా. సురేష్ బాబు, అకాడమిక్ కో ఆర్డినేటర్ డా.ఎం.అరుణ, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ స్ఫూర్తితో దోపిడి లేని సమాజాన్ని నిర్మిద్దాం

భగత్ సింగ్ వర్ధంతిలో.జిఎంపీఎస్ జిల్లా కార్యదర్శి.కే.లింగయ్య






**(హనుమకొండ జై భీమ్ న్యూస్)**

సమాజంలో ఉన్న దోపిడీ అసమానతలు నిరుద్యోగం పేదరిక నిర్మూలన కోసం సమ సమాజ స్థాపన ధ్యేయంగా భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాడబోయిన లింగయ్య పిలుపునిచ్చారు. ఈరోజు భగత్ సింగ్ 95వ వర్ధంతిని పురస్కరించుకొని బాలసముద్రంలోని జిల్లా కార్యాలయంలో వర్ధంతి భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం జరిగిన సభకి జిల్లా అధ్యక్షులు వేల్పుల రమేష్ అధ్యక్షతన వహించగా లింగయ్య మాట్లాడుతూ..... భారతదేశానికి స్వతంత్రం కావాలని బ్రిటిష్ పరిపాలన అంతం కావాలని అతి చిన్న వయసులోనే రికంబాన్ని నవ్వుతూ ముద్దాడరని ఆయన కొనియాడారు సమాజంలోని కుల అసమానతలు పోవాలని సంపూర్ణ స్వతంత్రం రావాలని ఒక మనిషి మరో మనిషిని ఒక దేశం మరో దేశాన్ని దోపిడీ చేయని దోపిడి రైత సమాజం స్థాపనకు పోరాడని ఆయన స్ఫూర్తితో పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు నేడు అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడాలని అమెరికాకు భారత సర్వభామాధికారాన్ని తాకట్టు పెట్టే మోడీ విధానాలను వ్యతిరేకంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రమేష్ జి.సమ్మయ్య. బండారి నారాయణ. గంద్రకోటి కుమార్ తొట్టె భీమన్న. నల్లబెట్ట చినరాజు సురేష్. కే శ్రీనివాస్. ఐలయ్ కుమార్.రవీందర్. కే కుమారస్వామి. పరశురాములు ఎం కుమార్. ఎస్. రమేష్. బి శ్రీనివాస్ .ఎం.సంపత్. ఎస్ లింగయ్య తిరుపతి. మేకల రాజ్ కుమార్.తదితరులు.పాల్గొన్నారు.

## తిరుమలలో పోటెత్తిన భక్తులు..

### శ్రీవారికి రికార్డు స్థాయిలో ఆదాయం

**తిరుమల, జై భీమ్ న్యూస్**

తిరుమల శ్రీవారి ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. మార్చి 22వ తేదీ ఆదివారం ఒక్కరోజే 86,091 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) సోమవారం వెల్లడించింది. భక్తుల రద్దీకి అనుగుణంగా శ్రీవారి హుండీ ఆదాయం కూడా గణనీయంగా పెరిగింది. ఆదివారం ఒక్కరోజే శ్రీవారికి రూ. 4.21 కోట్ల కానుకలు హుండీ ద్వారా సమకూరాయి. అదే సమయంలో 29,664 మంది భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రస్తుతం టైమ్‌స్లాట్ టోకెన్లు లేని సర్వదర్శనం భక్తులకు స్వామివారి దర్శనానికి సుమారు 18 గంటల సమయం పడుతోందని టీటీడీ అధికారులు తెలిపారు. కొండపై భారీ రద్దీ నెలకొనడంతో, కంపార్ట్‌మెంట్లు అన్నీ నిండిపోయి క్యూ లైన్లు బయట శిలాతోరణం వరకు విస్తరించాయి. శనివారంతో (మార్చి 21) పోలిస్తే ఆదివారం భక్తుల సంఖ్య, ఆదాయం రెండూ పెరిగాయి. శనివారం 77,864 మంది భక్తులు దర్శనం చేసుకోగా, రూ. 3.33 కోట్ల ఆదాయం వచ్చింది. కాగా, తిరుమలలో మార్చి 30 నుంచి ఏప్రిల్ 1 వరకు సాలకట్ల వసంతోత్సవాలు జరగనున్నట్లు టీటీడీ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే.

## అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

బీజేపీ మంగపేట మండల అధ్యక్షులు రావుల జానకిరావు

**మంగపేట మార్చి 23: జైభీమ్ న్యూస్**

ములుగు జిల్లా మంగపేట మండలంలో ఈ రోజు బీజేపీ పార్టీ నాయకులను పోలీసులు ముందస్తు అరస్ట్ చేశారు తెలంగాణ ప్రభుత్వం 6 గ్యారంటీల ఉప హామీలు అమలుపై భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పిలుపుమేరకు గోవిందరావుపేట మండలం చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్తున్నారని సమాచారం మేరకు ముందస్తుగా అర్ధరాత్రి మూడు గంటల ప్రాంతంలో స్థానిక పోలీసులు అరెస్టు చేయడం మంగపేట మండల అధ్యక్షులు రావుల జానకిరావు తీవ్రంగా ఖండిస్తున్నాం.ప్రజా ప్రభుత్వం అంటే ప్రశ్నించే వాళ్లను అరెస్టు చేయడమేనా హామీలను అమలు చేయకుండా ప్రజలను దగా చేస్తూ పబ్బం గడుపుతున్న రేవంత్ రెడ్డి సర్కార్ కు ప్రజలు గుణపాఠం చెప్పాలని పిలుపునివ్వడం జరిగింది.రేవంత్ రెడ్డి సర్కార్ ప్రజా వంచనకు గురై తగిన మూల్యం చెల్లించుకుంటుందని హెచ్చరిస్తున్నాం. అరేస్ట్ అయిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు రావుల జానకిరావు.కిషన్ మూర్ఛ జిల్లా ప్రధాన కార్యదర్శి



రామెడి శురేష్. పటేల్ సీనియర్ నాయకులు ఎరగాని విరాన్ కుమార్ మండల ప్రధాన కార్యదర్శి బోలి కొండ సాంబయ్య మండల కార్యదర్శి గుండారపు రోహిత్ కుమార్.ఎంబటి నవీన్.తదితరులు పాల్గొన్నారు

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE సమస్యలపై సమరంగా Jai Bheem TV సామాన్యుడి ఆయుధంగా

# వరంగల్‌కు కొత్త ఐటీఐలు ఎక్కడ? ఆధునీకరణలో ఆలస్యం ఎందుకు? అంటూ లోక్ సభలో ప్రశ్నించిన - ఎంపీ కడియం కావ్య


**న్యూ ఢిల్లీ / జై భీమ్ న్యూస్ :**



తెలంగాణలోని ఐటీఐలు, ఎన్ఎస్‌టీఐల స్థితిగతులు, వాటి ఆధునీకరణ అవసరంపై వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య లోక్‌సభలో ప్రశ్నించారు. ముఖ్యంగా వరంగల్ నియోజకవర్గంలో నైపుణ్యాభివృద్ధి అవకాశాలపై స్పష్టత ఇవ్వాలని కేంద్రాన్ని కోరారు. తెలంగాణలో పనిచేస్తున్న ఐటీఐలు, ఎన్ఎస్‌టీఐల సంఖ్య, అందిస్తున్న కోర్సులు, శిక్షణార్థుల నమోదు వివరాలను వెల్లడించాలని కోరారు. ముఖ్యంగా వరంగల్ ప్రాంతంలో ఆధునిక సాంకేతిక రంగాలకు అనుగుణంగా శిక్షణ అందిస్తున్నారా అనే అంశంపై కేంద్రాన్ని ప్రశ్నించారు. యువతకు ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్న నేపథ్యంలో, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఐఓటీ, రిన్యూవబుల్ ఎనర్జీ, 3డీ ప్రింటింగ్ వంటి రంగాల్లో శిక్షణ విస్తరణపై చర్యలు తీసుకున్నారా అని ప్రశ్నించారు. పరిశ్రమలతో భాగస్వామ్యాలు, ట్రైనర్ల నైపుణ్యాభివృద్ధి, ప్లేస్‌మెంట్లపై కూడా వివరాలు తెలియజేయాలన్నారు. ఈ మేరకు నైపుణ్యాభివృద్ధి కేంద్ర సహాయక శాఖా మంత్రి జయంత్ చౌదరి సమాధానమిస్తూ, రాష్ట్రంలో 301 ఐటీఐలు పనిచేస్తున్నాయని, అందులో వరంగల్‌లో 30 ఉన్నాయని తెలిపారు. గత మూడు సంవత్సరాల్లో రాష్ట్రవ్యాప్తంగా 1.30 లక్షల మంది శిక్షణ పొందగా, వరంగల్‌లో 11,754 మంది శిక్షణ పొందినట్లు వెల్లడించారు. అయితే కీలక అంశమైన కొత్త ఐటీఐలు, ఎన్ఎస్‌టీఐల స్థాపనపై ఎలాంటి ప్రతిపాదనలు లేవని కేంద్రం స్పష్టం చేసింది. వరంగల్ వంటి అభివృద్ధి చెందుతున్న ప్రాంతానికి కేంద్రం నుంచి సరైన మద్దతు లభించడం లేదని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. పీఎం-సేటు పథకం ద్వారా ఐటీఐల అభివృద్ధి జరుగుతోందని కేంద్రం చెప్పినా, రాష్ట్రానికి కొత్త సంస్థలు ఇవ్వడంలో నిర్లక్ష్యం ఎందుకని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో, యువతకు ఆధునిక నైపుణ్యాలు అందించడంలో కేంద్రం స్పష్టమైన చర్యలు తీసుకోవాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కోరారు. వరంగల్ అభివృద్ధిపై కేంద్రం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

# భగత్ సింగ్, రాజగురు,సుఖదేవ్‌ల 95వ వర్ధంతి సందర్భంగా యస్ ఫ్ ఐ,డి వైఫ్ఐ. ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

ఏటూరునాగారం ఏ ఎస్ పి మనన్ భట్





**ఏటూరునాగారం మార్చి 23: జైభీమ్ న్యూస్**

ఏటూరునాగారం సామాజిక వైద్యశాల బ్లడ్ బ్యాంక్ కేంద్రంలో రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎ యస్ పి మనన్ భట్. సిఐ ఏ. శ్రీనివాస్ .ఎస్సై మహేష్ టి యస్ యు టి ఫ్ జిల్లా అధ్యక్షులు పోడెం సమ్మయ్య మాట్లాడుతూ స్వతంత్ర వీరుల 95వ వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసినారు. స్వతంత్ర సమరయోధుల భగత్ సింగ్ స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో కొన్ని పేర్లు కులాలకుతీతంగా నిలిచిపోతాయి. అలాంటి అజరామరమైన వ్యక్తులలో భగత్‌సింగ్ ప్రముఖుడు. చరిత్రలో భగత్‌సింగ్ పేరు ఒక ఉద్వేగం, ఒక ఉత్తేజం. కేవలం 23 ఏళ్ల వయసులోనే దేశం కోసం ఉరికొయ్యను ముద్దాడిన యువ కిశోరం. ఆయన జీవితకాలం కేవలం 23 సంవత్సరాలే అయినప్పటికీ, ఆయన ఆలోచనలు శతాబ్దాలుగా భారత యువతను ప్రభావితం చేస్తూనే ఉన్నాయి. 1931 మార్చి 23న భగత్‌సింగ్‌ను, ఆయన సహచరులు శివరామ్ రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ను బ్రిటిష్ ప్రభుత్వం ఉరి తీసింది. ఆ రోజు భారతదేశ చరిత్రలో ఒక విషాద దినం. ప్రతి ఏడాది మార్చి 23న భగత్‌సింగ్ వర్ధంతి (షహీద్ దివస్) సందర్భంగా దేశం ఆయన త్యాగాన్ని స్మరించుకుంటూనే ఉంటుంది. భగత్‌సింగ్ వీరమరణం పొందిన విప్లవకారుడు మాత్రమే కాదు; ఆయన గొప్ప మేధావి, బహుభాషా కోవిదుడు, నిశితమైన పాఠకుడు, ఆలోచనాపరుడు, రచయిత, సమాజ విశ్లేషకుడు. 'విప్లవం అంటే బాంబులు, తుపాకుల సంస్కృతి కాదు. విప్లవం అంటే మా అర్థం- అన్యాయంపై ఆధారపడిన ప్రస్తుత పరిస్థితుల్లో మార్పు తేవడం' అంటారు భగత్‌సింగ్. సుఖదేవ్ రాజు గురు ల వారి త్యాగాలు ఎప్పటికీ మర్చిపోలేమని వారి త్యాగాలను కొనియాడుతూ వారు దేశం కోసం వారి ప్రాణాలు త్యాగం చేశారు వారి గుర్తుగా ప్రతి ఒక్కరు రక్తదానం చేయండి రక్తహీనత బాధితుల ప్రాణాలను కాపాడండి అంటూ క్యాంపు నిర్వహించిన ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ సభ్యులందరినీ అభినందించారు. ఈ కార్యక్రమం లో సిపిఎం సీనియర్ నాయకులు నర్రా శివప్రసాద్. యస్ ఫ్ ఐ జిల్లా కార్యదర్శి టి, ఎల్ రవి. జిల్లా ఉపాధక్షులు బాలు.నాయకులు వంశీ. విజయ్. గణేష్. రమేష్. ధనుష్. సాయి చరణ్. డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కర్నె లాజర్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (కో-ఎడ్యుకేషన్) జాతీయ సేవా పథకం

(ఎన్ ఎస్ ఎస్ ) యూనిట్-1, యూనిట్-2 ఆధ్వర్యంలో 23-03-2026 నుండి 29-03-2026 వరకు గుండ్లాసింగారం గ్రామంలో ప్రత్యేక (ఎన్ ఎస్ ఎస్ )-శిబిరం నిర్వహించబడుతోంది






**(హనుమకొండ జై భీమ్ న్యూస్)**

ఈ ఏడురోజుల శిబిరం ప్రారంభోత్సవం నేటి ఉదయం గుండ్లాసింగారం ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో ఘనంగా ప్రారంభమైంది. ప్రారంభ కార్యక్రమాల భాగంగా గ్రామస్థులు మరియు పాఠశాల విద్యార్థుల కోసం ఉచిత కంటి పరీక్షా శిబిరం ఏర్పాటు చేయబడింది. ఈ శిబిరాన్ని హనుమకొండలోని శరత్ మాక్స్ విజన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. దీనితో పాటు గ్రామంలోని పలు ప్రాంతాల్లో శుభ్రత కార్యక్రమాలు, ఆరోగ్యం, విద్య, సామాజిక బాధ్యతలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ (నేషనల్ సర్వీస్ స్కీమ్) ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ, ( గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేటర్ ) ఎల్. రవి నాయిక్, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కందుకూరి వేణు, మై భారత్ అయ్యడిప్యూటీ డైరెక్టర్ చింతకింది అన్వేష్, ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రమణ,(నేషనల్ సర్వీస్ స్కీమ్) ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ డి. శైలజ, డాక్టర్ ఎం. సౌజన్య పాల్గొన్నారు. మై భారత్ డిప్యూటీ డైరెక్టర్ చింతకింది అన్వేష్ ఆధ్వర్యంలో షహీద్ దివాస్ పాదయాత్ర నిర్వహించారు, ఇందులో (నేషనల్ సర్వీస్ స్కీమ్) వాలంటీర్లు మరియు గ్రామస్థులు ఉత్సాహంగా పాల్గొని సైనికుల త్యాగాలకు నివాళులర్పిస్తూ దేశభక్తి, సామాజిక బాధ్యతలను ప్రతిబింబించారు. ఈ సందర్భంగా ( నేషనల్ సర్వీస్ స్కీమ్) కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ వాలంటీర్లకు ( నేషనల్ సర్వీస్ స్కీమ్ ) ప్రాముఖ్యత, కార్యక్రమాలలో పాల్గొనడం వల్ల కలిగే లాభాలు, నాయకత్వం మరియు సేవాభావం వంటి నైపుణ్యాల అభివృద్ధి గురించి వివరించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమం కూడా నిర్వహించారు.

# ఏజెన్సీలో ఆదివాసి గిరిజనుల సమస్యలు పరిష్కరించాలని మన్యసీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గొప్ప వీరయ్య



**ఏటూరునాగారం మార్చి 23:జైభీమ్ న్యూస్**

ములుగు జిల్లా ఏజెన్సీలో ఏటూరునాగారం ఐటిడిఏ పరిధిలో ఏర్పాటుచేసిన గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇస్తూ ఆదివాసులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతున్న మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గొప్ప వీరయ్య మాట్లాడుతూ షెడ్యూల్ ప్రాంతంలో నాన్ ట్రైబల్ బోగస్ పట్టా భూముల పేరుతో ఇసుక మేటలకు పర్మిషన్ ఇవ్వద్దు అంటూ గిరిజనేతరులు చేపడుతున్న ఎన్టీఆర్ విగ్రహం ఎస్.కె మహమ్మద్ హుస్సేన్ ఇంటి నిర్మాణాన్ని తొలగించాలని 1/59 1/70 పెసా చట్టాలకు విరుద్ధంగా గిరిజనేతరులకు భూమి పట్టాలు ఇవ్వద్దని ప్రభుత్వ భూమిలో పగిడి పెల్లి వెంకటేశ్వర్లు కట్టిన ఇంటి నిర్మాణాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం తొలగించాలి. నక్క పుష్ప కొమరయ్య ప్రభుత్వ భూములు కట్టిన ఇంటి నిర్మాణాన్ని తొలగించాలని. ఏజెన్సీ ప్రాంతంలో కొత్తగా గిరిజనేతరులకు కరెంటు మీటర్లు ఇవ్వద్దు. కత్తి గూడెం 3వ ఇసుక క్వారీ గిరిజనేతరలతో ఏర్పాటు చేశారు ఇట్టి 3వ ఇసుక క్వారిని రద్దు చేయాలి. ఆదివాసి గిరిజన సొసైటీలకు ఇసుక క్వారీల డీఎల్సీలు నిర్వహించాలని. ఆదివాసి జనరల్ సంఘాలకు ఇసుక క్వారీల ద్వారా క్యూబిక్ మీటర్ కు 10 రూపాయలు ఇవ్వాలని కోరుతూ ఏటూర్ నాగరం ఏజెన్సీలో మొట్టమొదటిసారి జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులు ఎదుర్కొంటున్న సమస్యలు త్వరగా పరిష్కరించాలని కోరుతూ ఈ కార్యక్రమంలో మన్య సీమ పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈసం యాదయ్య, మన్య సీమ జిల్లా నాయకులు తోలేం సుధాకర్, పెద్దల రాంబాబు, గొప్ప చంద్రకాంత్, ఆక తిరుమలరావు, పూనెం రాములు, తాటి సునీల్, మంగపేట మండలం అధ్యక్షుడు తాటి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లా కోర్టుకు ఈమెయిల్ బాంబు బెదిరిపులు

ఇప్పటికే ఏపీ తెలంగాణలో పలు జిల్లా కోర్టులకు బెదిరింపులు

**మంగపేట, ములుగు మార్చి 23: జైభీమ్ న్యూస్**

ములుగు జిల్లా కోర్టులో బాంబు బెదిరింపులు తీవ్ర కలకలం సృష్టించింది కోర్టులో బాంబు పెట్టారు అంటూ వచ్చిన ఈమెయిల్ చూసి అధికార యంత్రాంగం ఒక్కసారిగా ఉలికిపడింది. సమాచారం అందుకున్న పోలీసులు డాగ్ స్కాడ్ తో రంగంలోకిదిగారు కోర్టు భద్రత కారణాల రీత్యా కోర్టు ప్రాంగనాన్ని ఖాళీ చేయించి న్యాయమూర్తులను న్యాయవాదులను సిబ్బందిలను ఖైదీలను బయటికి పంపించి పోలీసులు కోర్ట్ ప్రాంగణాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు తనిఖీలు చేపట్టారు కోర్టు లోపల పరిసర ప్రాంతంలో క్షుణ్ణంగా తనిఖీ చేశారు అధికారులు అందరూ ఊపిరి పీల్చుకున్నారు. తెలియని వ్యక్తుల బెదిరింపు మెసేజ్ పై కేసు నమోదు చేసి వారిని పట్టుకుంటాము అని చెప్పారు. ఏపీ తెలంగాణలో పలు జిల్లా కోర్టులకు బెదిరింపులు కలకాలం రేపుతున్నాయి




# గిరిజనేతరులు(మంచి) గిరిజనేతర్లు రెండూ ఒక్కటే

**మంగపేట మార్చి 23: జైభీమ్ న్యూస్**



ఇద్దరివలన ఆదివాసీల ఆస్థిత్వానికే ముప్పు వాటిల్లింది మంగపేట ఏజెన్సీకి అడ్డు పడే గిరిజనేతరులు పోరాటం పోరాటం మంగపేట మన ఏజెన్సీ రిజర్వేషన్ తీర్పు అడ్డు పడుతూ న్నారు రెండూ కావాలంటే.మనలోఆదివాసీ లు మధ్య ఐక్యతలేదు.సొంత లాబాలకోసం కొందరు సంఘాలుగా ఏర్పడి.కొంతమంది గ్రిజనేతర ప్రయోజనాల కోసం. గిరిజనేతర్లు అందరూ కాదు. కొంతమంది ఏజెన్సీ చట్టాలకు గౌరవించకుండా 1/70చట్టం మరియు( పిసా) చట్టం. ఈ రెండు చట్టాలను గౌరవించి. ఏ గిరిజేత్రులైన మాకు అన్నదమ్ములతో సమానం. పూర్వ నుంచి2026 గిరిజనేత్రులైన ఎవరితైనా గొడవలు గాని పంచాయతీలు గానీ లేవు మధ్యలో వచ్చిన. కొంతమందికి గిరిజేనెత్తురులు వారి స్వలభం కోసం ఆదివాసి గిరిజనేతల మధ్య పంచాయతీలు పెట్టి విడగొడుతున్నారు. ఉదాహరణకు మంగపేట ఏజెన్సీగా గుర్తింపు తీర్పు వచ్చినచో ఆదివాసి బతుకులు అభివృద్ధి ముందుకెళ్తే అని భావన తప్ప గిరినేతర్లపై ఎప్పుడు కూడా ఎలాంటి చెడు అభిప్రాయంగానే కక్ష సాధింపుగాని లేవని తెలియజేస్తూ.మా మంగపేట రిజర్వేషన్ సహకరించే ప్రతి ఒక్క గిరిజనేతడు మా అన్నదమ్ముల తో సమానం.మన భవిష్యత్ తరాలకు అందించాలి.రాబోయే భవిష్యత్తులో మా ఆదివాసులు అండ దండలతో మంచి ఉన్నతమైన భవిష్యత్తులో ఎదగాలని కోరుకుంటున్నాను ఆదివాసీ ప్రజా సంఘులు(జేఏసీ) ఆదివాసీ సేనా మండలం అధ్యక్షులు పోలేబోయిన ఆదినారాయణ.

# ఇటీవల రోడ్డు ప్రమాదంలో ప్రవేట్ లెక్చరర్ రాకేష్ మృతి

రాకేష్ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి

మృతిని తల్లికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి

**మార్చి 23 జైభీమ్ ప్రతినిది: (కాజీపేట్)**



ఫాతిమా ఐటిఐ ప్రైవేట్ లెక్చలేర్ అండ్ టెక్నీషియన్ పర్రె పాటి రాకేష్ అంతిమయాత్ర ఘనంగా సోమవారం సిద్ధార్థ నగర్ లో జరిగింది, కాజీపేట మండలం సిద్ధార్థ నగర్ కు చెందిన పర్రెపాటి రాకేష్ ఆదివారం తెల్లవారుజామున ఆత్మకూరు మండలం కటాక్షపురం చెరువు వద్ద రోడ్డుప్రమాదంలో మరణించిన రాకేష్ ఫాతిమా ఐటిఐ కాలేజీ లో గత 8 సంవత్సరాల నుండి పనిచేస్తున్నాడు విద్యార్థుల పట్ల రాకేష్ సోదర భావంగా ఆప్యాయతగా మిలిగేవాడు రాకేష్ మరణ వార్త విన్న ఐటిఐ సిబ్బంది క్యాథలీక్ సిస్టర్స్ ఐటిఐ విద్యార్థులు అంతిమ చివరి యాత్ర వరకు పాల్గొని కన్నీటి పర్యంతమయ్యారు..రాకేష్ తండ్రి ఇటివలే మరణించాడు తండ్రి మరణాంతరం తర్వాత ఇంటికి ఒక్కగాను ఒక్క కొడుకు లేకపోవడంతో తల్లి పరపాటి వినోద శోకసముద్రంలో మునిగిపోయింది, ఆమె యొక్క కన్నీటి పర్యంతం పలువురిని దుఃఖ సముద్రంలో ముంచేసింది. కొడుకు మరణ వార్త వినిన వెంటనే స్పృహలోకి కోల్పోయింది,దిక్కులేని స్థితిలో నన్ను ఒంటరిగా చేసి పోయావా కొడకా..అని ఆమె ఆమె కన్నీటితో వీడ్కోలు పరికింది. ఆయన శివయాత్రలో విద్యార్థిని విద్యార్థులు, సిబ్బంది మరియు గ్రామ ప్రజలు, స్నేహితులు బంధుమిత్రులు అంతిమ,చివరి యాత్ర వరకు కన్నీటి పర్యంతమయ్యారు.

**రాకేష్ తల్లికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి**

వినోద కు ఇందిరమ్మ ఇల్లు మరియు ఆర్థిక సహాయం అందించాలని ఐటిఐ ప్రిన్సిపాల్ ఫాదర్ ప్రేంసాగర్ కు,స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి,సిద్ధార్థ నగర్ బాబు కేంపు, సామాజిక సేవ నాయకులు,కుమ్మరిగూడెం మాజీ సర్పంచ్ మల్లమారి రమేష్,కుమ్మరి, సంపత్,మల్లమారి లింగమూర్తి,కుమ్మరి సాంబయ్య,వివిధ సంఘాల పెద్దలు కోరుతున్నాను.

# గ్రామాల్లో బెల్ట్ దందా బీభత్సం

**తిరుగుబాటు అనివార్యం అంటున్న మహిళలు?**
**బెల్ట్ దందాకు బ్రేక్ ఎప్పుడు..? -అధికారులకు సవాల్ విసురుతున్న (బెల్ట్) పెత్తందారులు**
**చర్యలు లేక చెలరేగుతున్న అక్రమ మద్యం రవాణా.**
**వైన్ షాప్ ని ఆనుకొని తినుబండారాల దుకాణం.**
**గ్రామాల్లో యువత భవిష్యత్తుపై మబ్బులు...**
**ఉవ్వేత్తున లేస్తున్న మహిళల ఆగ్రహం.**




**మార్చి 23 జైభీమ్ ప్రతినిధి: (వరంగల్ /రాయపర్తి)**

వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలో అక్రమ మద్యం (బెల్ట్)దందా రోజురోజుకీ విస్తరిస్తూ, వైన్ షాపు ఆనుకొని తిను బండారాలా దుకాణాన్ని నడుపుతూ,అధికారులకు సవాల్ విసురుతున్న పరిస్థితి నెలకొంది. వైన్ షాపు ప్రక్కన తినుబండారాల షాపు నిర్వహించవచ్చునా? అబ్కార్ శాఖ నిబంధనలకు విరుద్ధమా? మరి ఈ షాపులకి సెట్టింగ్ పర్మిషన్ ఉందా లేదా?అని చర్చించుకుంటున్న ప్రజలు. వైన్ షాపుల నిర్వాహకులు సిండికేట్‌గా మారి గ్రామాల వరకు మద్యం సరఫరా చేస్తూ యువతను మద్యానికి బానిసలుగా మార్చుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గత కొన్ని రోజులుగా ఈ వ్యవహారం పత్రికల్లో వెలుగులోకి వచ్చినప్పటికీ సంబంధిత అబ్కార్ శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. చర్యలు లేకపోవడంతో బెల్ట్ దందా పెత్తందారులు మరింత రెచ్చిపోతూ గ్రామాల్లో అక్రమంగా మద్యం విక్రయాలు కొనసాగిస్తున్నారు.గ్రామాల్లో మద్యం ఏరులై పారుతుండటంతో యువత దారి తప్పుతున్నారని, వారి భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడుతోందని ఆందోళన వ్యక్తమవుతోంది. కుటుంబాలు ఆర్థికంగా దెబ్బతింటుండగా, సామాజిక సమస్యలు పెరుగుతున్నాయని గ్రామ పెద్దలు పేర్కొంటున్నారు.ఇక మహిళల ఆగ్రహం ఉవ్వేత్తున ఎగసిపడుతోంది. గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారిపై తక్షణ చర్యలు తీసుకోకపోతే మహిళా సంఘాలు ఏకమై ఉద్యమానికి దిగేందుకు సిద్ధమవుతున్నాయి. "మద్యం అమ్మితే పథకాలు రద్దు" అనే నినాదంతో గ్రామస్థాయిలో కఠిన నిబంధనలు అమలు చేయాలని మహిళలు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో మహిళలు స్వయంగా ముందుకు వచ్చి బెల్ట్ దందాను అడ్డుకున్న ఉదాహరణలు కనిపిస్తున్నాయి. ఇదే దారిలో తమ గ్రామాల్లో కూడా నిర్ణయాలు తీసుకునేందుకు సిద్ధమవుతున్నారు.ఈ నేపథ్యంలో అయినా అబ్కార్ శాఖ అధికారులు మేల్కొని యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని అక్రమ మద్యం రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటారా? లేక మహిళల ఉద్యమం మరింత ఉద్ధృతం అవుతుందా? అన్నది వేచి చూడాల్సిన అంశంగా మారింది.

# రైతన్నల సంక్షేమానికి పెద్దపీట

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్**



**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**

రైతన్నల సంక్షేమానికి పెద్దపీట వేసి రైతులను అభివృద్ధి చేయాలంటే అది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానికి సాధ్యమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు రుణమాఫీ చేసిన సీఎం రేవంత్ రెడ్డికి రైతుల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలోని 70 లక్షల మంది రైతులకు మొదటి విడతలో భాగంగా ఒక ఎకరం వరకు భూమి ఉన్న రైతులందరికీ సుమారు ?3,590 కోట్లను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు.గత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం వందల వేల ఎకరాలు ఉన్న సంపన్న కుటుంబాలకు రైతుబంధు విచ్చలవిడిగా వారి ఖాతాలో జమ చేసి లక్షల కోట్లు దోచిపెట్టి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారన్నారు. సర్పంచులకు చెల్లించాల్సిన బిల్లులు చెల్లించకుండా వారిని అప్పుల పాలు చేసిన ఏకైక ప్రభుత్వం మీదే... గత సర్పంచులు ఇప్పటికీ చెప్పులు అరిగేలా కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్నారు.కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించే నైతిక హక్కు మీకు లేదన్నారు.ఇక బడ్జెట్పై మాట్లాడే నైతిక హక్కు మీకు లేదు... మీ ఫామ్ హౌస్ దొరగారు... కాలేశ్వరం పేరుతో లక్ష కోట్లు కాజేసి దాన్ని కూలేశ్వరం చేశారని ఏద్దేవా చేశారు.ఇప్పుడు కాలేశ్వరం నీళ్లు రాకుండా రైతులు అత్యధికంగా వారి పండిస్తున్నారు కాలేశ్వరం వల్ల ఉపయోగం లేదు కేవలం వారి కమిషన్ల కోసమే ప్రాజెక్టును నిర్మించారు...గత ప్రభుత్వం చేసిన అప్పులకు ఇప్పటివరకు అధిక మొత్తంలో కాంగ్రెస్ గవర్నమెంట్ వడ్డీ కడుతూ... రాష్ట్రాన్ని అభివృద్ధి పదం వైపు నడిపిస్తున్నారన్నారు. బిఆర్ఎస్ నాయకులారా కాంగ్రెస్ పార్టీపై అవాకులు చేవాకులు మానుకోండి... ఎమ్మెల్యే నాగరాజు సహకారంతో అయినవోలు మండలాన్ని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చేసి చూపిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఐనవోలు మండల ప్రజా ప్రతినిధులు మార్చి ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# హెచ్ఐవి నియంత్రణకు సమన్వయంతో చర్యలు

**గర్భిణీలకు తప్పనిసరి పరీక్షలు: డీఎంహెచ్ఓ డా. అప్పయ్య**

**హన్మకొండ, 23 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**



జిల్లాలో హెచ్ఐవి నియంత్రణను మరింత సమర్థవంతంగా అమలు చేయాలంటే వైద్య సిబ్బంది, కౌన్సిలర్లు, స్వచ్ఛంద సంస్థలు పరస్పర సమన్వయంతో కృషి చేయాలని హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (డీఎం హెచ్ఓ) డా. అప్పయ్య స్పష్టం చేశారు. సమాజంలోని ప్రతి వర్గానికి చేరుకునే విధంగా సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగితేనే హెచ్ఐవి వ్యాప్తిని నియంత్రించగలమని ఆయన అన్నారు. తెలంగాణ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ ఆదేశాల మేరకు సోమవారం డీఎంహెచ్ఓ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లాలోని హెచ్ఐవి నియంత్రణ కార్యక్రమాల పురోగతిని ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలో నిర్వహించిన (హెచ్ఐవి) పరీక్షల సంఖ్య, గుర్తించిన పాజిటివ్ కేసులు, వారికి అందిస్తున్న చికిత్స, ఫాలోఅప్ సేవలపై సమగ్రంగా చర్చించారు. ప్రతి గర్భిణీ స్త్రీ గర్భధారణ 12 వారాల లోపు తప్పనిసరిగా హెచ్ఐవి పరీక్ష చేయించుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యులు కూడా తమ వద్దకు వచ్చే ప్రతి గర్భిణీకి ఈ పరీక్షలు చేయించడం బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. తల్లి నుంచి శిశువుకు వైరస్ సంక్రమణను నివారించడంలో ఇది అత్యంత కీలకమని పేర్కొన్నారు. జిల్లాలో సేవలు అందిస్తున్న స్వచ్ఛంద సంస్థల పనితీరును సమీక్షిస్తూ, వారు చేస్తున్న అవగాహన కార్యక్రమాలు, ఫీల్డ్ స్థాయిలో చేపడుతున్న చర్యలను అభినందించారు. ముఖ్యంగా మైగ్రేటరీ జనాభా (వలస కూలీలు)పై ప్రత్యేక దృష్టి సారించాలని, వారికి పరీక్షలు, చికిత్స, అవగాహన అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. "మిషన్ ఎయిడ్స్ సురక్ష" కార్యక్రమం కింద నిర్వహించాల్సిన హెచ్ఐవి, హెచ్.బిఎ1సి, సిఫిలిస్ పరీక్షలు, లక్ష్య గ్రూపుల గుర్తింపు, చికిత్స విధానాలు, నివారణ చర్యలపై విస్తృతంగా చర్చించారు. హై రిస్క్ ప్రాంతాలు, హై రిస్క్ గ్రూపులపై ప్రత్యేక దృష్టి పెట్టి అవగాహన కార్యక్రమాలను మరింత విస్తరించాలని అధికారులకు ఆదేశించారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో విస్తృత ప్రచారం ద్వారా ప్రజల్లో అపోహలను తొలగించి, ముందస్తు పరీక్షలపై చైతన్యం కల్పించాలన్నారు. హెచ్ఐవి పాజిటివ్ వ్యక్తులకు అందించే సేవలను మరింత మెరుగుపరచాలని, వారి గోప్యతను కాపాడుతూ సమగ్ర వైద్య సహాయం అందించాలని సూచించారు. అలాగే కౌన్సిలింగ్ సేవలు బలోపేతం చేసి, చికిత్సను మధ్యలో నిలిపివేయకుండా నిరంతర ఫాలోఅప్ నిర్వహించాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో అడిషనల్ డీఎంహెచ్ఓ డా. టి. మదన్ మోహన్ రావు, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మేనేజర్ శ్రీమతి ఎన్. స్వప్న మాధురి, జిల్లా మాస్ మీడియా అధికారి వి. అశోక్ రెడ్డి, కమలాకర్, ఆర్. సురేష్ తదితర అధికారులు పాల్గొన్నారు. అలాగే జీఎంహెచ్, టీబీ విభాగ ప్రతినిధులు, సీహెచ్‌సీ పర్కాల్ సిబ్బంది, ఎంజీఎం ఐసీటీసీ కౌన్సిలర్లు, ఆర్‌డీఎంఎం, మారి, ట్రక్కర్స్, వర్ద్, కరుణ మైత్రి పాజిటివ్ నెట్వర్క్, సంపూర్ణ సురక్ష కేంద్రం ప్రతినిధులు హాజరై తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

# భద్రకాళీ ఆలయంలో ఐదవ రోజు వైభవం, హుండీ ఆదాయం రూ.1.08 కోట్లు





**వరంగల్, 23 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

వరంగల్ మహానగరంలోని చారిత్రక శ్రీ భద్రకాళీ దేవస్థానంలో జరుగుతున్న వసంత నవరాత్ర మహోత్సవాలు ఐదవ రోజుకు చేరుకుని భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా కొనసాగుతున్నాయి. సోమవారం నిర్వహించిన కార్యక్రమాలు ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని మరింత పెంచాయి. సోమవారం ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభమైన పూజా కార్యక్రమాలు నిత్యాహ్నికంతో కొనసాగి, అనంతరం కల్పోక్త విధానంలో విశేష జనహనామార్చనాభిషేకాలు నిర్వహించారు. అమ్మవారికి లక్ష కరవీర (గులాబీ రంగు గన్నేరు) పూలతో ప్రత్యేక అర్చనలు చేసి నివేదనలు సమర్పించారు. తర్వాత భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. మంగళవారం కార్యక్రమాలకు శ్రీ కుందూరు అనిల్ రెడ్డి -- అనిత దంపతులు ఉభయదాతలుగా వ్యవహరించారు. ఇక భక్తుల సౌకర్యార్థం వరంగల్ మార్వాడీ మిత్ర మండలి సభ్యులు ముందుకు వచ్చి 50 కూల్ వాటర్ క్యాన్లను దేవస్థానానికి అందజేశారు. అర్జున్, ఉత్తమ్, ముఖేష్, రమేష్, దినేష్, హితేష్, భరత్, వినయ్ కేతారాం, క్రైలేష్, సురేష్ తదితరులు ఈ సేవలో పాల్గొన్నారు. ఈ క్యాన్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి రామల సునీతకు ధర్మకర్తల సమక్షంలో అందజేశారు. అదేవిధంగా ఆలయంలో హుండీ లెక్కింపు కార్యక్రమం కూడా నిర్వహించారు. ఖమ్మం జిల్లా సహాయ కమిషనర్ ఎం. వీరస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ డా. బి. శివసుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు, ఇతర సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హుండీ ద్వారా వచ్చిన ఆదాయం మొత్తం రూ. 1,08,46,744/-గా నమోదైనట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి రామల సునీత తెలిపారు. భక్తుల విరాళాలతో దేవస్థానానికి వచ్చిన ఈ ఆదాయం ఆలయ అభివృద్ధికి వినియోగించనున్నట్లు తెలిపారు.

# చేనేత కార్మికుల హక్కుల కోసం ఐక్యంగా పోరాటం

**'చలో హైదరాబాద్'కు పిలుపు**

**హైద్రాబాద్, 23 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**



చేనేత కార్మికుల హక్కుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కార్మికులంతా ఐక్యంగా ఉద్యమంలో భాగస్వాములు కావాలని తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షుడు ఆడేపు నగేష్ నేత పిలుపునిచ్చారు. ఈ నెల 25న హైదరాబాద్‌లో నిర్వహించనున్న "చలో హైదరాబాద్" మహా ధర్నాకు పెద్ద ఎత్తున పద్మశాలి సంఘాలు, చేనేత కార్మికులు తరలిరావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆయన మాట్లాడుతూ, తరతరాలుగా కులవృత్తిని ఆధారంగా చేసుకుని జీవిస్తున్న చేనేత కార్మికులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ కార్మికుల జీవన పరిస్థితుల్లో గణనీయమైన మార్పు రాకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత పరిశ్రమ అభివృద్ధి చెందాలంటే, కార్మికులకు స్థిరమైన ఆదాయం, భరోసా, సంక్షేమ పథకాలు తప్పనిసరిగా అందాల్సిన అవసరం ఉందన్నారు. చేనేత రంగాన్ని కాపాడుకోవాలంటే ఐక్యతే ప్రధాన ఆయుధమని, ప్రతి చేనేత కార్మికుడు ఉద్యమంలో చురుకుగా పాల్గొనాలని నగేష్ నేత పిలుపునిచ్చారు. పద్మశాలి సమాజం ఐక్యంగా నిలిస్తేనే కార్మికుల సమస్యలు పరిష్కార దిశగా ముందుకు వెళ్తాయని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వం ముందుంచిన ప్రధాన డిమాండ్లను వివరించారు. చేనేత భరోసా పథకం అమలు, నేతన్నల భీమా సదుపాయం కల్పన, సహకార సంఘాల క్యాష్ క్రెడిట్ రుణమాఫీ, సహకార సంఘాల ఎన్నికల నిర్వహణ వంటి కీలక అంశాలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇవి అమలు అయితేనే చేనేత కార్మికుల ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని తెలిపారు. అలాగే, చేనేత రంగాన్ని ప్రోత్సహించే విధంగా ప్రభుత్వం ప్రత్యేక విధానాలు తీసుకురావాలని, మార్కెటింగ్ సదుపాయాలు, ముడిసరుకు సబ్సిడీలు, సరైన ధరలు కల్పించాలని కోరారు. కార్మికుల కష్టానికి తగిన ప్రతిఫలం లభించేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. చివరగా, అన్ని వర్గాల చేనేత కార్మికులు, పద్మశాలి సంఘాలు, సహకార సంఘాల సభ్యులు కలిసి ఐక్యంగా పోరాడితేనే హక్కులు సాధ్యమవుతాయని, ఈ నెల 25న జరిగే మహా ధర్నాను విజయవంతం చేయాలని ఆడేపు నగేష్ నేత పిలుపునిచ్చారు.

# హైదరాబాద్ ను మూడు ప్రత్యేక జోన్లుగా విభజిస్తున్నాం: రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

పెరుగుతున్న జనాభా, వాహనాల రద్దీకి అనుగుణంగా హైదరాబాద్ నగరాన్ని అద్భుత నగరంగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. శాసనమండలిలో అభివృద్ధిపై జరిగిన చర్చలో పాల్గొన్న ఆయన, భవిష్యత్ అవసరాల దృష్ట్యా నగరాన్ని మూడు ప్రత్యేక జోన్లుగా విభజిస్తున్నట్లు వెల్లడించారు. క్యూర్, ప్యూర్, రేర్ విభాగాలుగా ఈ ప్రణాళిక సాగనుంది. నగరంలోని కాలుష్యాన్ని తగ్గించేందుకు ఓఆర్ఆర్ లోపల ఉన్న పరిశ్రమలన్నింటినీ వెలుపలికి తరలిస్తామని ఆయన స్పష్టం చేశారు. ట్రాఫిక్ రద్దీని తగ్గించడమే లక్ష్యంగా అండర్‌పాస్‌లు, సర్ఫేస్ రోడ్లు మరియు భారీ ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టబోతున్నట్లు సీఎం తెలిపారు. ముఖ్యంగా శామీర్‌పేట, మేడ్చల్ వైపు వెళ్లే ప్రయాణికుల కోసం ప్రత్యేక కారిడార్లు నిర్మిస్తామని, దీని కోసం కేంద్ర ప్రభుత్వ సంస్థలతో మాట్లాడి భూసేకరణ చేస్తున్నామని పేర్కొన్నారు. మెట్రో రైలు విస్తరణకు ఎల్ అండ్ టీ సంస్థ ముందుకు రాకపోవడంతో కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రభుత్వమే రూ. 15 వేల కోట్లు కేటాయించి మెట్రోను స్వాధీనం చేసుకుందని, త్వరలోనే మరో 76 కిలోమీటర్ల మేర మెట్రోను విస్తరిస్తామని భరోసా ఇచ్చారు.

# వడ్డేపల్లి వద్ద గంజాయి పట్టివేత - ఇద్దరికి 5 ఏళ్ల జైలు శిక్ష

**హన్మకొండ, 23 మార్చి 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)**

సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన గంజాయి రవాణా కేసులో కోర్టు కఠిన తీర్పు వెలువరించింది. నాన్-గ్రేవ్ చీణూరా కేసులో ఇద్దరు నిందితులకు ఐదేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు జరిమానా విధించింది. క్రైమ్ నంబర్ 436/2023, ఎస్.సీ నంబర్ 5/2024 కింద నమోదు చేసిన ఈ కేసులో నిందితులు సునీల్ కుమార్ డాకువా (29), సుకాంత్ నాయక్ (30)గా గుర్తించారు. వీరు ఒడిశా రాష్ట్రం గంజాం జిల్లాకు చెందినవారు. 2023 జూలై 28న వడ్డేపల్లి క్రాస్ రోడ్ వద్ద అనుమానాస్పదంగా సంచులతో నిలబడి ఉన్న నిందితులను పోలీసులు గమనించారు. పోలీసులు దగ్గరకు రాగానే పారిపోవడానికి ప్రయత్నించగా వెంటనే అదుపులోకి తీసుకున్నారు. అనంతరం తనిఖీ చేయగా వారి వద్ద నుంచి 19 కిలోల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ ఎన్. రవికిరణ్ కేసు నమోదు చేసి, తహసిల్దార్ సమక్షంలో పంచనామ నిర్వహించారు. దర్యాప్తును ఇన్స్పెక్టర్ పి. సత్యనారాయణ రెడ్డి పర్యవేక్షణలో పూర్తి చేశారు. కేసును విచారించిన కోర్టు ఎన్.డి.పి.ఎస్ చట్టం కింద నిందితులు దోషులని నిర్ధారించి, ఒక్కొక్కరికి 5 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ. 10,000 జరిమానా విధించింది. ఈ కేసులో కీలక పాత్ర పోషించిన కోర్ట్ హెడ్ కానిస్టేబుల్ ఎం. చందర్‌ను ప్రస్తుత ఇన్స్పెక్టర్ ఎం. రంజిత్ కుమార్ అభినందించారు. పోలీసులు సమర్థవంతంగా దర్యాప్తు చేయడం వల్లే నిందితులకు శిక్ష పడిందని తెలిపారు.

# రూ.80 లక్షల అభివృద్ధి పనులు నిలిచిపోవడం పై ఆందోళన -- కమిషనర్‌కు వినతి పత్రం

**హన్మకొండ, 23 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**



హసన్ పర్తి ప్రాంతంలోని 66వ, 56వ డివిజన్‌లలో అభివృద్ధి పనులు నిలిచిపోవడంతో స్థానిక ప్రజాప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేస్తూ అధికారులను ఆశ్రయించారు. నగరంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో భాగంగా 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ ఆదేశాల మేరకు ప్రతినిధులు జిడబ్ల్యూఎంసి ఇంచార్జ్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్‌కు వినతి పత్రం సమర్పించారు. వినతి పత్రంలో పేర్కొన్న వివరాల ప్రకారం, హసన్పర్తి 66వ డివిజన్‌తో పాటు సమీపంలోని 56వ డివిజన్ పరిధిలో సుమారు రూ. 80 లక్షల విలువైన పలు అభివృద్ధి పనులకు ఇప్పటికే టెండర్లు పిలిచి, కాంట్రాక్టర్‌ను ఎంపిక చేసినప్పటికీ, వర్క్ అగ్రిమెంట్ ప్రక్రియ పూర్తికాకపోవడంతో పనులు ప్రారంభం కాలేదని తెలిపారు. దీంతో రోడ్లు, డ్రైనేజీ, మౌలిక వసతులకు సంబంధించిన పనులు నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పనులు ఆలస్యం కావడం వల్ల స్థానికంగా మౌలిక సదుపాయాల కొరత మరింత పెరిగిందని, ముఖ్యంగా వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో డ్రైనేజీ సమస్యలు తీవ్రంగా మారే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని వెంటనే సంబంధిత కాంట్రాక్టర్‌తో వర్క్ అగ్రిమెంట్ పూర్తి చేసి పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను కోరారు. ఈ సందర్భంగా అధికారులు సానుకూలంగా స్పందించి సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో హసన్ పర్తి మండల అధ్యక్షుడు మారం తిరుపతి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్యామ్, కుంబర్కర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# విశాఖలో నటి శ్రుతి హాసన్ సందడి

ఆమెను చూసేందుకు ఎగబడ్డ ఫ్యాన్స్




విశాఖపట్నంలో నటి శ్రుతి హాసన్ సందడి చేశారు. ఓ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూంను ఆమె ప్రారంభించారు. ఇక, తమ అభిమాన నటి షోరూం ప్రారంభోత్సవానికి రావడంతో ఆమెను చూసేందుకు అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. షోరూం ప్రారంభోత్సవం అనంతరం శ్రుతి హాసన్ అభిమానులతో సెల్ఫీలు దిగారు. ఈ కార్యక్రమంలో శ్రుతి హాసన్‌తో పాటు ఎమ్మెల్యేలు సి.హెచ్. వంశీ కృష్ణ, వి. రామకృష్ణ బాబు కూడా పాల్గొన్నారు.


# వరుస సినిమాలతో తమిళ తంబీలను అలరించేందుకు సిద్ధమైన రోజా



తమిళ చిత్ర పరిశ్రమలో ఇప్పుడు సీనియర్ నటీమణుల రీ-ఎంట్రీ ట్రెండ్ నడుస్తోంది. శోభన వంటి నటీమణుల బాటలోనే, ఇప్పుడు మాజీ మంత్రి రోజా కూడా మళ్లీ మేకప్ వేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో బిజీగా ఉంటూ తమిళ సినిమాలకు దూరమైన రోజా... 12 రోజుల తర్వాత ఇప్పుడు వరుస ప్రాజెక్టులతో తమిళ తంబీలను అలరించేందుకు సిద్ధమయ్యారు. ప్రస్తుతం కోలీవుడ్‌లో చర్చనీయాంశమైన చిత్రం 'అన్బే డయానా'. పారి ఎలవళగన్ హీరోగా నటిస్తున్న ఈ రొమాంటిక్ లవ్ స్టోరీలో రోజా ఒక పవర్‌ఫుల్ పాత్రలో కనిపించబోతున్నారు. ఈ చిత్రంలో ఆమె హీరో తల్లిగా నటిస్తున్నారు. పెరంబూర్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ కథలో రోజా పాత్ర చాలా కీలకంగా ఉంటుందని సమాచారం. ఇటీవల విడుదలైన 'పెరంబూర్ గానా' సాంగ్‌లో రోజా తన పాత రోజులను గుర్తు చేస్తూ వేసిన మాస్ స్టెప్పులు నెట్టింట వైరల్ అవుతున్నాయి. డాన్స్‌లో తన ఎనర్జీని చూపిస్తూ ఫ్యాన్స్‌ను ఖుషీ చేశారు. కేవలం 'అన్బే డయానా' మాత్రమే కాకుండా, రోజా నటించిన 'లెనిన్ పాండ్యన్' చిత్రం కూడా విడుదలకు సిద్ధంగా ఉంది. ఇటీవల రాధికా శరత్‌కుమార్ 'తాయి కిళవి' చిత్రంతో మంచి సక్సెస్ అందుకోవడంతో, రోజా రీ-ఎంట్రీ సినిమాలపై కూడా భారీ అంచనాలు నెలకొన్నాయి. మిలియన్ డాలర్ స్టూడియోస్ నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉంది.

# ఇప్పుడు ఇండస్ట్రీ పరిస్థితి ఏంటో అందరికీ తెలుసు: శర్వానంద్

యువ హీరో శర్వానంద్ తెలుగు సినీ పరిశ్రమ ప్రస్తుత పరిస్థితిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు ఇండస్ట్రీ పరిస్థితి ఏమిటో అందరికీ తెలుసు అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. ఆదివారం జరిగిన తన కొత్త సినిమా 'బైకర్' ట్రైలర్ విడుదల కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మంచి సినిమాలు రావాలన్నా, నిర్మాణ వ్యయం అదుపులో ఉండాలన్నా నిర్మాతల పాత్ర చాలా కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు. సినిమా నిర్మాణంలో నిర్మాత క్రియాశీలత గురించి శర్వానంద్ వివరిస్తూ, "నిర్మాతలు స్క్రిప్ట్ దశ నుంచి ప్రతిరోజూ సెట్‌కు వచ్చి దగ్గరుండి పనులు చూసుకుంటే ప్రొడక్షన్ ఖర్చు పెరగదు. అప్పుడే మంచి సినిమాలు తీయగలం" అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా 'శతమానం భవతి' సినిమాకు నిర్మాత దిల్ రాజు దగ్గరుండి పాటలు రాయించుకున్న విషయాన్ని గుర్తుచేశారు. దిల్ రాజులాగే యూవీ క్రియేషన్స్ వంశీ, నిర్మాత బన్నీ వాసు కూడా తమ సినిమాల పట్ల ఎంతో డెడికేషన్‌తో పనిచేస్తారని శర్వానంద్ ప్రశంసించారు. నిర్మాతలు హీరోల వెనకుండి, మంచి కథలతో బడ్జెట్‌లో సినిమాలు తీసి డబ్బులు సంపాదిస్తే అందరూ బాగుంటారు. హీరోలకు కూడా అది చాలా సంతోషాన్నిస్తుందన్నారు. నిర్మాతలందరూ ఈ పద్ధతి పాటిస్తే పరిశ్రమకు మేలు జరుగుతుందని ఆయన సూచించారు.





# ఆ వీడియోలకు, మాకు ఎలాంటి సంబంధం లేదు: మంగ్లీ

ప్రముఖ గాయని మంగ్లీ పేరు చెప్పి కొందరు వ్యక్తులు మైక్రోఫైనాన్స్ పేరిట అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారనే వార్తలు కలకలం రేపుతున్నాయి. ఈ వ్యవహారంపై మంగ్లీ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ ఒక సుదీర్ఘ అధికారిక ప్రకటన విడుదల చేసింది. తన ప్రొఫెషనల్ ఈవెంట్స్ మినహా తనకు ఎలాంటి ఇతర వ్యాపారాలు లేవని, ముఖ్యంగా మైక్రోఫైనాన్స్ రంగంతో తనకు కానీ, తన కుటుంబానికి కానీ ఎటువంటి సంబంధం లేదని ఆమె స్పష్టం చేసింది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న కరెన్సీ కట్టలకు సంబంధించిన వీడియోలకు, తన ఇంటికి ఎటువంటి సంబంధం లేదని మంగ్లీ క్లారిటీ ఇచ్చింది. కావాలనే తన ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు కొందరు ఇలాంటి దుష్ప్రచారం చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని పోలీస్ శాఖను ఆమె కోరారు. తన పేరు వాడుకుంటూ ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే నమ్మవద్దని మంగ్లీ ప్రజలకు విజ్ఞప్తి చేసింది. అక్రమాలకు పాల్పడుతున్న వ్యక్తులతో తనకు ఎలాంటి పరిచయాలు లేవని తేల్చిచెప్పింది. తన తమ్ముడిని లేదా తనను కేవలం షోలు, ప్రొఫెషనల్ ఈవెంట్స్ కోసం మాత్రమే చాలా మంది సంప్రదిస్తుంటారని, అది కేవలం ఆ ప్రోగ్రామ్ ఆహ్వానాల వరకే పరిమితమని వివరించింది. అంతకు మించి వారి వ్యక్తిగత వ్యాపారాలతో తమకు సంబంధం లేదని పేర్కొంది.